


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 301 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 5 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## 'లోకేశ్‌కు సీఎం పదవి.. చంద్రబాబు ఇంట్లో గొడవలు'

**విశ్వం వాయిస్ న్యూస్ తాడేపల్లి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌పై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్య మంత్రి పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవ చేస్తున్నారని అన్నారు. ఇదే సమయంలో తండ్రిని మించిన అవినీతిలో లోకేశ్ మునిగి పోయారని విమర్శలు చేశారు. భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించింది అంటూ కామెంట్స్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తాజాగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవలు పెడుతున్నాడు. కుటుంబ కలహాలు పెరిగాయి. లోకేశ్‌ను అందుకే చంద్రబాబు పొగుడుతున్నారు. సరిగ్గా చదువుకోని లోకేశ్‌ను మంత్రిని చేశారు. - మిగతా3లో

# అత్యధిక తలసరి ఆదాయం సాధించాలి



- వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించాలి
- అప్పుడే అధిక జీఎస్‌డీపీ సాధ్యం
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన జీవనం రెండూ ముఖ్యమే
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా... రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. 'మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ కీలకం. అలా చేస్తేనే జీఎస్‌డీపీలో వృద్ధి నమోదై ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలుగుతాం' అని పేర్కొన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)పై సీఎం సోమవారం సచివాలయంలో సమీక్షించారు. '2025–26లో రూ.3,47,871 తలసరి ఆదాయం సాధించాలి. 2029 నాటికి దీన్ని రూ.5.42 లక్షలకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధితోపాటు ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించడమూ ముఖ్యమే. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలి. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీని తయారు చేయాలి. ప్రతి కుటుంబ ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు చేయాలి. - మిగతా2లో



## తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే..

- మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను సెటిల్ చేసుకోండి: సుప్రీంకోర్టు
- సమస్య పరిష్కారం కోసం ఓ కమిటీని ప్రతిపాదిస్తున్నాం
- ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆలయ ట్రస్టు బోర్డుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది




## తీవ్ర చిక్కుల్లో అనిల్ అంబానీ

- బ్యాంక్‌లకు ఈడీ నోటీసులు
- మనీలాండరింగ్ కేసులో దర్యాప్తు చేపట్టిన ఈడీ
- మొత్తం 12-13 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు
- వీటిల్లో పబ్లిక్ సెక్టార్‌తోపాటు ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు

## భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న టెస్లా

- భారత్ లో రెండో షోరూం ప్రారంభించనున్న టెస్లా...
- ముంబై తర్వాత ఢిల్లీలో రెండో షోరూం ఏర్పాటు
- ఆగస్టు 11న ఏరోసిటీలో ప్రారంభం కానున్న ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- ప్రస్తుతం మోడల్ వై కారు మాత్రమే విక్రయం
- దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లకు అవకాశం




## సింగపూర్‌లో జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసింది

- మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యం
- స్వచ్ఛాంధ్ర కోసం సీఎం చంద్రబాబు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు
- డిసెంబన్ నాటికి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా ఏపీని మారుస్తాం
- మీడియా సమావేశంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ





## ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..

- లోక్‌సభలో గణాంకాలను వెల్లడించిన మంత్రి..!
- దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు
- 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేత

## రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు.. అందుకేనా?



## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ

- ఆగస్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువ
- జనవరి నెలలో కర్నాటక, తమిళనాడు, తెలంగాణలో పర్యటించి అక్కడ అమలు జరుగుతున్న ఫ్రీ బస్సు పథకాన్ని పరిశీలించినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటన




## అంతర్జాతీయంగా విస్తరిస్తున్న అదానీ..

- వియత్నాంలో భారీ పెట్టుబడులు
- వియత్నాంలో 10 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులకు అదానీ గ్రూప్ ప్రణాళిక
- పోర్టులు, ఇంధనం, లాజిస్టిక్స్ రంగాలపై ప్రధానంగా దృష్టి
- వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ నేతలతో గౌతమ్ అదానీ భేటీలో వెల్లడి
- డా నాంగ్‌లోని లీన్ చియు పోర్ట్ ప్రాజెక్టుపై ప్రత్యేక ఆసక్తి
- అంతర్జాతీయంగా వ్యాపార విస్తరణలో భాగంగా ఈ కీలక నిర్ణయం

# విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు



- ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి.
- ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి
- టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.

**విశ్వం వాయిస్ న్యూస్ విశాఖపట్టణం**

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డు లో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు - మిగతా3లో

# సింగపూర్‌లో జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసింది

**అమరావతి :** సింగపూర్ లో గత జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. ఈ ఏడాది చివరకల్లా రాష్ట్రాన్ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు పురపాలక శాఖ మంత్రి నారాయణ...గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్ధాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు...స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఈఎస్, కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి...చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలి...స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి...ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు...ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు... స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి సహకారం కావాలి...కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో



అమలుచేసేలా చర్యలు చేపట్టాలి....రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది... అవార్డులు సొందిన మున్సిపాల్టీల అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిం దన్నారు మంత్రి నారాయణ. ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు...రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లతో పాటు కొత్తగా కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ ప్లాంట్ లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్ యార్డ్ రహితంగా మారుతుందన్నారు.అలాగే ద్రవ వ్యర్ధాల నిర్వహణ కోసం సీవరేజి ట్రీట్ మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటుచేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్‌కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.**

2014–19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని. గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు. దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్న మంత్రి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు. సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు.సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిం దన్నారు. అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

# బెజవాడలో మల్టీలెవల్ పార్కింగ్

**విజయవాడ :** విజయవాడ శివారు యనమలకుదురులో రూ.30 కోట్లతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం సిద్ధమైంది. రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒకేసారి 500 కార్లు, 2000 బైక్‌లు నిలిపేలా దీనిని నిర్మించారు. దాత సంగా నరసింహారావు రూ.70 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల కోసం అన్నదాన భవనం, 50 గదుల కాటేజీ కూడా ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ఈ పార్కింగ్ భవనం అందుబాటులోకి రానుంది.విజయవాడలో తొలి మల్టీ లెవల్ సిద్ధమైంది. నగర శివారులో యనమలకుదురు దగ్గర దేవాదాయ శాఖకు చెందిన రామలింగేశ్వరస్వామి ఆలయం దగ్గర ఈ పార్కింగ్ భవనం ఏర్పాటు చేశారు. ఎకరా స్థలంలో రూ.30 కోట్లతో 3 అంతస్తుల్లో దాత సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 500 కార్లు, 2 వేల బైక్‌లు నిలిపే అవకాశం ఉంది. యనమలకుదురులోని రామలింగేశ్వ రస్వామి ఆలయానికి భక్తులు ఏటా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించారు.. రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఈ మల్టీ లెవెల్ భవనం ఉపయోగపడుతుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్లు, ఫస్ట్ ఫ్లోర్‌లో బైక్‌లు పార్క్ చేసేందుకు స్థలం ఉంది. మిగిలిన ఫ్లోర్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. యనమలకుదురుకు చెందిన శివ భక్తుడైన సంగా నరసింహారావు ఈ ఆలయం కోసం ఎంతో సేవ చేశారు. ఆయన తన సొంత డబ్బుతో అభివృద్ధి పనులను చేస్తున్నారు.. యనమలకుదురు ఆలయ ప్రాంగణంలో



ఉపాలయాలు, విశాల ప్రదేశాన్ని డెవలప్ చేశారు. గత 20 ఏళ్లుగా ఆయన తన జీవితాన్ని శివాలయం కోసం అంకితం చేయడం గొప్ప విషయం. నరసింహారావు ఆలయానికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేశారు. అలాగే అక్కడ ప్రస్తుతం చేపట్టిన పనులకు రూ.42 కోట్లు కేటాయిస్తున్నారు. ఈ ఆలయంలో రూ.12 కోట్లతో అన్నదానం కోసం భవనం నిర్మిస్తున్నారు.. అలాగే ఇదే భవనంపైన ఏకంగా 50 గదుల తో కాటేజీ నిర్మాణం జరుగుతోంది. ఈ ఆలయానికి సంబం ధించి భవిష్యత్తులో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని నరసింహారావు టార్గెట్ పెట్టుకున్నారు. యనమలకుదురు ఆలయం దగ్గర రెండేళ్ల కిందట మల్టీ లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణాన్ని ప్రారంభించామని.. మరో నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మొత్తం మీద విజయవాడతో పాటుగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ మల్టీ లెవెల్ పార్కింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

## 'లోకేశ్‌కు సీఎం పదవి.. చంద్రబాబు ఇంట్లో గొడవలు'

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబును మించిన అవినీతిపరుడు లోకేశ్. చంద్రబాబు ప్రతీ విషయంలోనూ డ్రామాలు ఆడుతున్నారు. భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు. ఢిల్లీలో పనిచేసే ఇతర దేశాల విలేకర్లకు నెలవారీ జీతాలు ఇస్తున్నారు. పాకిస్తాన్ జర్నలిస్టులకు కూడా చంద్రబాబు డబ్బులు పంపుతున్నారు. పదే పదే 90 దేశాలు అంటూ చంద్రబాబు మాట్లాడే మాటల వెనుక చాలా కథ ఉంది.

**అందుకే రామోజీకి భూమి..**

చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించిందిఅందుకే ఆయన్ను సింగపూర్ ప్రభుత్వం దూరం పెట్టింది. కుట్రలు పన్నటంలో చంద్రబాబును లోకేశ్ మించి పోయాడు. ఇప్పుడు లోకేశ్ భజన చేయటంలో ఎల్లో మీడియా పోటీ పడుతోంది. పత్రికలను అడ్డం పెట్టుకుని ఎన్టీఆర్ మనుషులను పార్టీకి దూరం చేశారు. తనకు ఇష్టమైన వారిని దగ్గర చేర్చుకుని, ఎన్టీఆర్ టీమ్‌ని వెళ్లగొట్టారు. తాను అడిగిన వందలాది ఎకరాల భూమిని రామోజీరావుకు ఎన్టీఆర్ ఇవ్వలేదు. ఆ కోపంతో ఉన్న రామోజీరావుని చంద్రబాబు దగ్గరకు చేర్చుకున్నారు. ఆ తర్వాత నుండి చంద్రబాబు తన కుట్రలకు మరింత పదును పెట్టారు.

**అన్నింటా బాబు మనుషులే..**

ఎన్టీఆర్ గెలుపు వెనుక నేను ఉన్నానని నాపై కుట్రలు పన్నారు. నన్ను రాజ్యాంగేతర శక్తి అంటూ నాపై ఆరోపణలు చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని బిల్‌గేట్స్‌ని మించిన ధనవంతుడ్ని కావాలని చంద్రబాబుకు కోరిక ఉండేది. అందుకే విపరీతమైన అవినీతి, అక్రమాలు, కుట్రలు చేస్తూ వస్తున్నారు. పరిపాలన చేతగాని చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ బతుకుతున్నారు. తండ్రిని మించిన అవినీతిలో లోకేశ్ మునిగి పోయారు. ఇసుక, మద్యంలో తండ్రీ కొడుకుల అవినీతి తారాస్థాయికి చేరింది. ఇక్కడ సంపాదించిన డబ్బంతా సింగపూర్‌లో పెట్టుబడి పెడుతున్నారు. సీబీఐ, ఈడీ సహా అనేక న్యాయ వ్యవస్థల్లో చంద్రబాబు మనుషులు ఉన్నారు. తాము దోచుకున్న డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు. ఈ అవినీతి ప్రభుత్వం ఎంతోకాలం నిలవదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మందు బాబులకు గుడ్ న్యూస్

**అమరావతి :** రాష్ట్రంలో మద్యం పాలసీ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఆధారంగా ఈ కొత్త మద్యం విధానాన్ని అమలు చేయనుంది. మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమనే విధంగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. దీంతో అల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించ వచ్చునని భావిస్తుంది. అంటే.. మద్యం కారణంగా పేదల ఇళ్లు, ఒళ్లు గుల్లా కాకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు

-మొదటిపేజీ తరువాయి

భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ.19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ.1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్–2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ.4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ.1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ.1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆగష్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే రాష్ట్రంలోని మహిళలకు అందరికి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఆగస్టు 15వ తారీఖున ఈ పథకం అమలుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. జనవరి నెలలో కర్నాటక, తమిళనాడు, తెలంగాణలో పర్యటించి అక్కడ అమలు జరుగుతున్న ఫ్రీ బస్సు పథకాన్ని పరిశీలించినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ముందు మహిళలకు ఎన్నో స్కీములు చెప్పామని, దానిలో ఉచిత బస్సు పథకాన్నికి మహిళలు మొగ్గు చూపారు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికయినా జీరో టికెటింగ్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉటుందని మంత్రి స్పష్టం చేశారు.

## అత్యధిక తలసరి ఆదాయం సాధించాలి

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా ఇచ్చే నిధుల్ని క్రోడీకరించాలి' అని చంద్రబాబు నిర్దేశించారు. 'సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. పర్యావరణం దెబ్బతినకుండా చూడాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించాలి. పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యమివ్వాలి' అని సూచించారు. ఈ ఏడాది ఉద్యాన పంటల ద్వారా రూ.1,26,098 కోట్లు, ఆక్వా అనుబంధ పరిశ్రమల ద్వారా రూ.1.12 లక్షల కోట్లు జీవీఏ జోడించినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్‌లో**

ఈ నెల 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలను ఆన్‌లైన్‌లో ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఆర్టీజీఎస్ ఆధ్వర్యంలోని ఎవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం. వివిధ ప్రభుత్వ శాఖలూ ఇలాగే ప్రమాణాలు రూపొందించుకుని సూచికలు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్తు, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర తదితర రంగాలకు ఇండికేటర్లు నిర్దేశించుకోవాలి. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది పెద్ద సంపద అవుతుంది. కృత్రిమ మేధ ద్వారా దాన్ని విశ్లేషించి వినియోగించుకుని.. ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ప్రతి త్రైమాసిక పురోగతిపైన ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి' అని చంద్రబాబు సూచించారు. 'బయటి ప్రపంచం చూడకుండా మనమే తెలివైనవాళ్లమని అనుకోవడం సరికాదు. 60 లక్షల జనాభా ఉన్న సింగపూర్ పరిమిత వనరులతోనే అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో ఉన్న భారత్ కూడా చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది' అని పేర్కొన్నారు. సమీక్షలో సీఎస్ కె.విజయానంద్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రణాళికశాఖ అధికారులు పాల్గొన్నారు

## భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న టెస్లా

ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, భారత మార్కెట్‌లో తన కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. ముంబైలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించిన నెల రోజుల్లోపే, ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీలో రెండో షోరూంను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ కొత్త 'టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఆగస్టు 11న ఢిల్లీలోని ఏరోసిటీలో ఉన్న ఖరీదైన వరల్డ్‌మార్క్ 3 కాంప్లెక్స్‌లో ప్రారంభం కానుంది. ఈ షోరూం ఏర్పాటు పనులు దాదాపు పూర్తికావచ్చాయి. దీనికి సంబంధించిన చిత్రాలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జాతీయ రాజధాని ప్రాంతంలోని వినియోగదారులను ఆకర్షించే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ షోరూం కోసం నెలకు సుమారు రూ. 25 లక్షల అద్దె చెల్లించనున్నట్లు సమాచారం. గత నెల జూలై 15న టెస్లా తన తొలి భారతీయ షోరూంను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హాజరై, తమ రాష్ట్రంలో పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కేంద్రంతో పాటు తయారీ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేయాలని టెస్లాను ఆహ్వానించారు. ప్రస్తుతానికి టెస్లా భారత్‌లో 'మోడల్ వై' అనే ఒక్క మోడల్‌ను మాత్రమే విక్రయిస్తోంది. దీని ఎక్స్–షోరూమ్ ధర రూ. 59.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఈ కారు రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. స్టాండర్డ్ రియర్–వీల్ డ్రైవ్ వేరియంట్ 60 %ఎెౌష్ట్ర% బ్యాటరీతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఇక లాంగ్–రేంజ్ వేరియంట్ 75 %ఎెౌష్ట్ర% బ్యాటరీతో 622 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. తొలి దశలో ముంబై, పుణె, ఢిల్లీ, గురుగ్రామ్ నగరాల్లోని కొనుగోలుదారులకు డెలివరీలలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఫ్లాట్–బెడ్ ట్రక్కుల ద్వారా నేరుగా కస్టమర్ల ఇంటికే వాహనాలను డెలివరీ చేయనున్నారు. వినియోగదారుల సౌలభ్యం కోసం దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వాహన రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా టెస్లా తన అధికారిక వెబ్‌సైట్‌ను అప్‌డేట్ చేసింది. అదనంగా రూ. 6 లక్షలు చెల్లిస్తే లభించే 'ఫుల్ సెల్ఫ్–డ్రైవింగ్' ఫీచర్‌ను భవిష్యత్తులో భారత్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

## అంతర్జాతీయంగా విస్తరిస్తున్న అదానీ..

అదానీ గ్రూప్ అంతర్జాతీయంగా తన కార్యకలాపాలను విస్తరించే వ్యూహంలో భాగంగా కీలక ముందడుగు వేసింది. ఆగ్నేయాసియా దేశమైన వియత్నాంలో ఏకంగా 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) భారీ పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ప్రకటించింది. ఇది అదానీ గ్రూప్ విదేశాల్లో పెడుతున్న అతిపెద్ద పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఇటీవల వియత్నాం రాజధాని హనోయిలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆ దేశ కమ్యూనిస్ట్ పార్టీ జనరల్ సెక్రటరీ టో లామ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీ సందర్భంగా అదానీ గ్రూప్ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. వియత్నాం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, తమ పెట్టుబడులకు అక్కడ అనుకూల వాతావరణం ఉందని గౌతమ్ అదానీ పేర్కొన్నారు. వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు, ఇంధనం (ముఖ్యంగా పునరుత్పాదక ఇంధనం), లాజిస్టిక్స్, రవాణా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అధునాతన సాంకేతిక రంగాలలో ఈ పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా, డా నాంగ్ నగరంలోని లీన్ చియు పోర్ట్ ప్రాజెక్టుపై అదానీ గ్రూప్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఈ పోర్ట్ నిర్మాణం కోసం ప్రాథమికంగా 2 బిలియన్ డాలర్ల పెట్టుబడికి వియత్నాం ప్రభుత్వం నుంచి సూత్రప్రాయ ఆమోదం కూడా లభించినట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, ఇది అదానీ గ్రూప్ నిర్వహిస్తున్న నాలుగో అంతర్జాతీయ పోర్ట్ అవుతుంది. ఇప్పటికే అదానీ పోర్ట్స్ ద్వారా వియత్నాంలో కార్యకలాపాలు నిర్వహిస్తుండటం ఈ విస్తరణకు మరింత కలిసి రానుంది. వియత్నాం సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, డిజిటల్ ఆవిష్కరణలపై గౌతమ్ అదానీ ప్రశంసలు కురిపించారు. తమ దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే అంతర్జాతీయ కంపెనీలను స్వాగతిస్తామని, వారికి పూర్తి సహకారం అందిస్తామని వియత్నాం నాయకత్వం స్పష్టం చేసింది. ఈ భారీ పెట్టుబడి నిర్ణయం అదానీ గ్రూప్ గ్లోబల్ విస్తరణ వ్యూహంలో ఒక మైలురాయిగా, ఆగ్నేయాసియా ఆర్థిక ముఖచిత్రంలో భారత కంపెనీలకు పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు

-మొదటిపేజీ తరువాయి

భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ.19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ.1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్–2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ.4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ.1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ.1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...





# ప్రభుత్వ వైఖరిని గర్హిస్తూ..

- వినూత్న రీతిలో చెవిలో పువ్వులతో ఎలక్ట్రికల్ వర్కర్స్ నిరసన
- ఈనెల 20న శ్రీకాకుళం సభకు ఎలక్ట్రీషియన్లు హాజరుకావాలి
- బొజ్జ రామకృష్ణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విక్రమహాలు లో ఎలక్ట్రికల్ వర్కర్స్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ రామకృష్ణ,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ సోదరుల ఆరోగ్య రీత్యా 20మంది ఎలక్ట్రికల్ సోదరుల కుటుంబాలకు ఈ.ఎస్.ఐ గుర్తింపు కార్డులు గౌరవ అధ్యక్షులు ఎం.వి.జి.వి ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు,ఎలక్ట్రిషన్ల పై ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలియజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో భవన నిర్మాణ కార్మికులకు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి 500 రోజులు అవుతున్నా ఇప్పటికీ కూడా భవన నిర్మాణ కార్మికులకు మేలు అనేది ఏమాత్రం పరిగణలో తీసుకోలేని దుస్థితి ఏర్పడిందని విమర్శించారు.కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల పట్ల ఏమాత్రం పట్టించుకోవడంలేదని, భవన నిర్మాణ కార్మికులను నట్టేట ముంచుతున్నటువంటి మంత్రి ఇప్పటికైనా కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ముందు అడుగు వేస్తారని భావిస్తున్నామని బొజ్జ రామకృష్ణ అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఈశ్రమ పోర్టల్ ఎంతో మంది కార్మిక శాఖ ద్వారా చేసి వారి టార్గెట్లు చూసుకున్నారు తప్ప కార్మికుడికి ఎటువంటి ఉపయోగం లేదని ఆయన విమర్శించారు.కార్మికుడు యాక్సిడెంట్లో మరణిస్తే కార్మిక శాఖ డిపార్ట్మెంట్ కి వెళితే వారు సైట్ పనిచేయట్లేదు అనే సమాధానం చెబుతున్నారని,, ఇప్పటికీ 2022 మాత్రమే అవుతున్నవి అని చెబుతున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కార్మికులకు సమస్య వస్తే ఎవరికి చెప్పాలని ఆవేదన చెందారు.కార్మికులు కుటుంబానికి మ్యారేజ్,డెలివరీ, మరణ సమయంలో సహాయం తీసేశారని,యాక్సిడెంట్ అయితే ప్రమాద బీమా తీసేసారని యాక్సిడెంట్ లో మరణించినా బీమా తీసేసారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి కార్మికుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించే నారా చంద్రబాబు దీనిపై కార్మికులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 20వ తారీఖున శ్రీకాకుళం లో జరిగే సభకు వివిధ జిల్లాల నుండి ఎలక్ట్రిషన్లు హాజరు కావాలని తద్వారా భవన నిర్మాణ కార్మికులపై ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరికి కొన్ని తీర్మానాలు తీసుకొని ప్రభుత్వానికి తెలియజేయాలని బొజ్జ రామకృష్ణ కోరారు. రాజమహేంద్రవరం చుట్టుపక్కల ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సోదరులు గుర్తింపు కార్డు లేకుండా ఎవరు పని చేయరాదని, ఎలక్ట్రికల్ యూనియన్ లో గుర్తింపు కార్డులు తీసుకొని దగ్గర పెట్టుకొని పని చేయాలని ఆయన కోరారు. ప్రతి ఏరియాలో స్క్వాడ్ పరిశీలించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రేట్లు విధానంలో కూడా రేట్లు అనుసరించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగా ఆచార్యులు, సెక్రెటరీ ఆశపు శ్రీనివాస్, బుజ్జి, జాయింట్ సెక్రెటరీ గోవాడ కొండబాబు, కోశాధికారి సుదర్శన్ షణ్ముఖం, సార్వకోట లక్ష్మణరావు, యూనియన్ ఆర్గనైజర్ సి మాల వీరభద్రరావు, కమిటీ మెంబర్స్ ఎడ్ల శేఖర్, గడ్డం ప్రసన్నకుమార్ , నిమ్మలపూడి రవివర్మ, పాలపర్తి అప్పారావు,ఎలక్ట్రికల్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే టెస్ట్ విజేతలకు బెల్టులు అందచేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కవలగొయ్యి గ్రామంలోని ఎంపిపి ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఎలెట్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ పంచికట్ల శ్రీనువాస్ కరాటే టెస్టు నిర్వహించారు.అందులో ఎనిమిది మంది చిన్నారులు పాల్గొనగా ఇద్దరు విజయం సాధించారు. పెయ్యల నక్షిక తన్విశ్రీ,మట్టా పద్మ తేజస్వి బెల్ట్ విజయం సాధించారు. విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ అధ్యాపకులు,విద్యావేత్త చెల్లూరి రాజరంజిత్ రత్నకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు,బెల్టులు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మరక్షణకు, శారీరక, మానసిక ధారుడ్యానికి దోహదపడే కరాటేను చిన్నారులకు నేర్పిస్తున్న కరాటే మాస్టర్ పంచికట్ల శ్రీనువాసును అభినందించారు.

## అద్భుత అభినయ విన్యాసం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నర్తన ఋషి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ శిష్యులచే ఆలయ నృత్యం నవజనార్దన పారిజాతం ప్రదర్శన శ్రీ సద్గురు సన్నిధి నిర్వాహణలో శ్రీ త్యాగరాజ నారాయణదాస సేవా సమితి ప్రాంగణంలో జరిగింది. తొలుత జి.రిషిక ,శాన్విక,రూపాశ్రీలచే ఆలయ నృత్యం రంగప్రవేశంగా వినాయక కౌతం , అన్నమయ్య కీర్తనలు చుడముచ్చటగా, అద్భుతంగా నర్తించి తొలి ప్రదర్శనతోనే ప్రేక్షకులు కరతాళ ధ్వనులు అందుకున్నారు.గోదావరి తీరంలో వెలసిన నవ జనార్దన స్వామి ఆలయంలో ప్రాచీన కాలంలోనర్తించబడిన,ప్రపంచంలోనే అతి పెద్ద నాట్య ప్రక్రియగా ప్రసిద్ధి పొందిన నవజనార్దన పారిజాతం,భామాకలాపాన్ని అంకిత ఐశ్వర్య, ఆరుషి దుర్గాంబిక, భానుదుర్గ,నవ్యశ్రీ,నయనిక ఈ ఐదుగురు సత్యభామలై సత్యభామలోని ధీరత్వాన్ని, గర్వాన్ని, దుఃఖాన్ని ఇలా నవరసాలను అద్భుతంగా అభినయిస్తూ ఉత్తేజంగా నర్తించారు.సప్పా దుర్గాప్రసాద్ నవజనార్దన పారిజాత భామాకలాపం లో తన పాండిత్యాన్ని చూపించారు.ఈ అద్భుత అభినయాన్ని ప్రేక్షకులు తన్మయంతో తిలకించి కరతాళధ్వనులతో అభినందించారు.నర్తకిలను సద్గురు సన్నిధి వ్యవస్థాపకులు శిష్టు మధుసూదనరావు,మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్, వైసీప రాజమహేంద్రవరం పార్లమెంటు ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితర పుర ప్రముఖులు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు.గురుదేవులు డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు: తాటిపూడి.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని దోసకాయలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 1 నుండి 7 వరకు నిర్వహిస్తున తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ అన్నారు. దోసకాయలపల్లిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ఆమె మాట్లాడుతూ ప్రసవించిన వెంటనే తమ బిడ్డలకు ముర్రే పాలు అవసరమైన మోతాదులో ఇచ్చినట్లయితే పిల్లలకు అవసరమైనమంచి పోషక విలువలతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరిగి,సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఆమె తెలిపారు. నేడు కొందరు తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వడానికి ఇష్టపడటం లేదని, అలా చేయడంవల బాల్యంలోని పిల్లలకు దుర్గా కాళికా వ్యాధులకి గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి తల్లీ తన బిడ్డకు పాలు ఇవ్వడం తన బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎ రామలక్ష్మి, ఎం పావని,కె లక్ష్మీ, పి వరలక్ష్మి,కె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ఉపయోగాలపై అవగాహన సదస్సు



**సీతానగరం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ఎంపీడీవో ఆఫీస్ నందు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నందు శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో సీతానగరం ఎస్సై డి రామ్ కుమార్ పిఓసిఎస్ఓ చట్టంపై లోన్ యాప్లు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై, ముఖ్యంగా శక్తి ఆప్ యొక్క ఉపయోగాలపైన అవగాహన కలిగించారు.ఈ సదస్సులో సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ తో పాటు సీతానగరం ఎంపీడీవో, ట్రైనింగ్ ఎస్సై సురేష్, నార్త్ జోన్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు చీర కవచం బహుకరణ



**రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవాలయంలో వేయించేసిన 12వ శక్తి పీఠం అయిన శ్రీ మాణిక్యాంబ అమ్మ వారికి మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ దంపతులు అమ్మవారికి బంగారపు పూత గల చీర కవచాన్ని బహుకరించారు. సంప్రోక్షణ అనంతరం అర్చకులు,వైదిక సిబ్బంది అమ్మవారికి అలంకరించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు ఆలయ సిబ్బంది అందజేశారు.

## ఆగస్టు 8న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం.

- ఏపీ ఆదివాసీ జేఏసీ పిలుపు.
- షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి.
- 2025 మెగా డీఎస్సీ నుండి షెడ్యూల్డ్ ప్రాంత టీచర్ పోస్టులు మినహాయించి స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలి.



**దేవీ పట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలనే నినాదంతో మారేడుమిల్లిలో ఈనెల 8వ తేదీన జరిగే ముందస్తు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపునిచ్చింది. సోమవారం ఉదయం మారేడుమిల్లిలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకల పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఏపీ ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ జీవో నెంబర్3ను రద్దు అయిన తర్వాత ఆ జీవోను పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారని,అలాగే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం చేయడానికి హామీ ఇచ్చారన్నారు,ఆ హామీలను నెరవేర్చుతూ ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాటికి షెడ్యూల్ ప్రాంతం ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని మరియు మెగా డీఎస్సీ 2025 షెడ్యూల్డ్ ప్రాంత టీచర్ పోస్టులు స్థానిక ఆదివాసీ అభ్యర్థుల తోనే భర్తీ చేయాలని,ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారిక ప్రకటన చేయాలని కోరారు.ఆగస్టు 8న మారేడుమిల్లి మండల కేంద్రములో జరిగే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ద్వారా మా డిమాండ్లను ముందుగా ప్రభుత్వానికి గుర్తు చేయడానికి ఒకరోజు ముందుగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ నేతలు కంగల శ్రీనివాసు,మడివి నెహ్రూ,మట్ల కృష్ణా రెడ్డి,కర్రి సన్యాసి రెడ్డి,తెల్లం శేఖర్,పొడియం పండు దొర,శారపు నాగేశ్వరావు,కత్తుల వెంకట రమణ రెడ్డి,బట్టు బుజ్జి రెడ్డి,అందాల సూర్యనారాయణ రెడ్డి,మణుగూరు బాపూజీ రెడ్డి,చిన్నా రెడ్డి,కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ల మంజూరు

# పెన్షన్ ఉద్యోగ భద్రత కల్పించండి






- రాజమండ్రి కలెక్టరేట్ ఎదుట కదంతొక్కిన జర్నలిస్టులు
- ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్స్ 'డే' కు అనూహ్య స్పందన..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాజమండ్రి జిల్లా ఫెడరేషన్ యూనిట్ సభ్యులు సోమవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ కదం తొక్కారు.14 డిమాండ్ల పై జర్నలిస్టులు నినాదాలు చేశారు. శాంతియుత నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కు సభ్యులు వి. రవికుమార్, వరద నాగేశ్వరరావు,జి. గిరీష్ కుమార్ (గుప్తా), పి.వెంకటేష్, బి.శ్రీనివాస్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, నూతన అక్రిడేషన్లు, బీమా సదుపాయం, పింఛన్లు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ సమస్యలు గుర్తించి జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అలా కాని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలను రాజమండ్రిలో కలెక్టర్ పి.ప్రశాంతి కు వివరించామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఏసీ. బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా జర్నలిస్టులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతికు సమర్పించిన వినతి పత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసులు జారీ చేయాలని, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించాలని,జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.సురేష్ , డి.శ్రీనివాస్, జి.సోమశేఖర్, ఎన్.సాయిరాం , సిహెచ్. త్రినాథ్, సిహెచ్ శివ నారాయణ , పి.వీరబాబు,వై.ఉమామహేశ్వర రావు (బాబి),ఐ.దామోదర్, టి.పురుషోత్తమ రాజు,పి. సాయి, లైన్ జానీ రాయ్,ఏ.ఆంజనేయులు, డీ.కే.దుర్గాప్రసాద్,బి.సూర్య చందర్రావు,వై. శ్రీనివాస్,కె. దొరబాబు ,కె. మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా చిరంజీవి రవిశంకర్ నియామకం.




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బీజేపీ జిల్లా నాయకులు పాతూరి చిరంజీవి రవిశంకర్ ను రాజమహేంద్రవరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు అందుకున్నారు. రవిశంకర్ ను శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు శాలువాతో సత్కరించి అభినందించడం జరిగినది. ఈ నామినేటెడ్ పదవి కొరకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రభుత్వానికి ప్రపోజల్ పంపగా, జిల్లా మ్యాజిస్ట్రేట్ (కలెక్టర్) ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఈ ఉత్తర్వులను జారీ చేయడం జరిగినది.ఈయన గత బిజెపి జిల్లా కమిటీలో రెండవ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు, ప్రస్తుత జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఎడిటర్ వాయిస్

# మరో మైలురాయి చేరిన ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. 2025 జూలై 30 బుధవారం సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండవ లాంచ్ ప్యాడ్ నుండి జీఎస్ఎల్వీ - ఎఫ్16 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఈ మిషన్ కేవలం భారతదేశ అంతరిక్ష శక్తిని చాటి చెప్పడమే కాకుండా ప్రపంచ శాస్త్రవేత్తల మధ్య సహకారానికి నిదర్శనం. సుమారు 1.5 బిలియన్ అమెరికన్ డాలర్ల అంచనా వ్యయంతో కూడిన ఈ భారీ అంతరిక్ష మిషన్ నాసా, ఇస్రో సంయుక్తంగా పనిచేయడం ద్వారా ఆర్థిక భారాన్ని, సాంకేతిక నష్టాలను పంచుకోవడానికి వీలు కల్పించింది. ఈ రాకెట్ 51.7 మీటర్ల ఎత్తు, సుమారు 420 టన్నుల బరువు కలిగి ఉంది. ఇస్రో చేపట్టిన 18వ జీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం. పైగా ఇస్రో సొంత క్రయోజెనిక్ ఇంజిన్‌ను ఉపయోగించి చేసిన 12వ ప్రయోగం. సాధారణంగా భూమికి అత్యంత ఎత్తులో ఉండే కక్ష్యలలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి ఉపయోగించే ఈ రాకెట్‌ను ఈ సారి సూర్య సమకాలిక ధ్రువ కక్ష్యలోకి పంపడం ద్వారా ఇస్రో తన సాంకేతిక సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఇది ఏ రకమైన మిషన్లకైనా రాకెట్లను ఉపయోగించగల ఇస్రో నైపు ణ్యాన్ని తెలియజేస్తుంది. మూడు దశల ఈ రాకెట్ మొదటి దశ ఘన ఇంధనంతో, రెండవ దశ ద్రవ ఇంధనంతో, మూడవ దశ అధునాతన క్రయోజెనిక్ ఇంజిన్‌తో పనిచేసింది. గతంలో అనేక దేశాలు ఈ సాంకేతికతను భారతదేశంతో పంచుకోవడానికి నిరాకరించాయి. ఈ ఉపగ్రహం సాధారణ ఉపగ్రహంలా కాకుండా ప్రపంచంలోనే మొదటిసారిగా రెండు వేర్వేరు పౌనఃపున్యాలను (ఎల్-బ్యాండ్, ఎస్-బ్యాండ్) ఉపయోగించే రాడార్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ రెండు పౌనఃపున్యాల వలన 'నిసార్' మేఘాలను కూడా ఛేదించి పగలు, రాత్రి తేడా లేకుండా భూమిపై, మంచుపై ఉన్న ప్రాంతాలను చాలా స్పష్టంగా చిత్రీకరించగలదు. ఈ మిషన్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో కీలకమైన సమాచారాన్ని అందిస్తుంది. ప్రకృతి వైపరీత్యాలపై విలువైన సమాచారాన్ని అందిస్తుంది. హిమాలయ పర్వతాలలో హిమానీ నదాలు, మంచు పలకల ఆరోగ్యంపై, నీటి లభ్యతను అంచనా వేయడానికి, హిమానీ నద సరస్సుల నుండి వచ్చే వరదలను అంచనా వేయడానికి సహాయపడుతుంది. అడవుల ఆరోగ్యం, వృక్షజాలం, కార్బన్ నిల్వలు, భూమిపై పచ్చదనాన్ని పర్యవేక్షించి వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఈ సమాచారాన్ని అందించి ప్రపంచ వ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన ప్రయత్నాలను మెరుగు పరుస్తుంది. ఈ మిషన్, అంతరిక్షంలో అంతర్జాతీయ సహకారానికి బలమైన చిహ్నం. ప్రపంచంలోని రెండు ప్రముఖ అంతరిక్ష సంస్థలు ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలా కలిసి వచ్చాయో ఇది చూపిస్తుంది. పైగా ప్రపంచ అంతరిక్ష రంగంలో భారతదేశ స్థానాన్ని నమ్మకమైన, సమర్థవంతమైన భాగస్వామిగా బలపరుస్తుంది. గగన్‌యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్య క్రమం, భారతీయ అంతరిక్ష కేంద్రం అభివృద్ధి వంటి భవి ష్యత్ ప్రతిష్టాత్మక మిషన్లకు మార్గం సుగమం చేస్తుంది. నిసార్ ఉత్పత్తి చేసే డేటా ఉచితంగా అందుబాటులో ఉంటుంది. దీని ప్రయోజనాలు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ప్రభు త్వాలు, విపత్తు నిర్వహణ సంస్థలచే పొందబడతాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో 'నిసార్' వంటి మిషన్లు కేవలం శాస్త్రీయ విజయాలు మాత్రమే కాకుండా విధాన నిర్ణయాలు, ప్రమాద అంచనా,



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# కవితకు జీవశైలి ఇచ్చిన వడ్డేపల్లి

తెలుగు భాషా సాహిత్యంలో గేయ సాహిత్యానికి విలక్షణ శైలి, హృదయాన్ని తాకే భావ వృద్ధి, సంగీతానికి తగిన పద సౌందర్యాన్ని అందించిన అరుదైన రచయిత వడ్డేపల్లి కృష్ణ (ఆగస్టు 5, 1948 – సెప్టెంబర్ 6, 2024). లలిత గీతాల నుంచి భక్తి గీతాల వరకు, జానపద గేయాల నుంచి చలనచిత్ర పాటల దాకా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేసిన వారు. ఆయన రచనలు వినిపించడమే కాదు, హృదయాన్ని పరవశింప జేసే శక్తిని కలిగి ఉన్నాయి. 1948 ఆగస్టు 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఒక చేనేత కుటుంబంలో జన్మించిన వడ్డేపల్లి కృష్ణ గారికి చిన్ననాటి నుంచి సాహిత్యం, సంగీతంపై మక్కువ ఉండేది. తల్లిదండ్రులు లక్ష్మమ్మ, లింగయ్యల అనుసంధానంలో పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే కవిత్వానికి ఆకర్షితులయ్యారు. సినారె ప్రభావం స్పష్టంగా కనిపించే ఆయన పదబంధాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం కాలక్రమేణా గేయసాహిత్యానికి సజీవ ముద్రగా మారాయి. 1968లో "స్రవంతి", "కృష్ణా పత్రిక"లలో పద్యాలు, గేయాలు ప్రచురితమవడం ద్వారా ఆయన రచనా జీవితం మొదలైంది. 'కవికల్యాణం', 'గడ్డిపువ్వు', 'గాంధీ', 'మూడుపూలు ఆరుకాయలు', 'సంక్రాంతి లక్ష్మి', 'స్వదేశీయం', 'వివేకానంద విజయం', 'ఆమ్రపాలి', 'బతుకమ్మ', 'జయజయహే తెలంగాణ', 'రమణీయ రామప్ప' వంటి అనేక సంగీత నృత్యరూపకాలు వ్రాసిన ఆయన, జాతీయ, ప్రాంతీయ నేపథ్యాలను భావప్రధానంగా మలచగల గుణాన్ని కలిగి ఉన్నారు. ఆకాశవాణి ద్వారా ప్రసారమైన ఆయన లలిత గీతాలు సామాన్య శ్రోతల నుండి సాహిత్య ప్రియుల దాకా విశేష ఆదరణ పొందాయి. "ఎందుకో ఈ కళ్లలో", "వచ్చే సాయంకాలం మౌనమే పలుకేలా", "తల్లి నీ చూపే దేవుడయ్యేను" వంటి పాటలు శ్రోతల మధుర జ్ఞాపకాల్లో నిలిచి పోయాయి. 'చిత్రాలకు గీతాలు రచించిన ఆయన, చలన చిత్ర గేయ సాహిత్యంలో సాహిత్య విలువను నిలబెట్ట




గలిగిన అరుదైన రచయితగా గుర్తింపు పొందారు. ఆయన టెలివిజన్ సీరియల్స్ కూడా రూపొందించారు, వాటిలో "భక్త కవి పోతన", "భారతీయ సంస్కృతీ శిఖరాలు" ముఖ్యమైనవి. "గోభాగ్యం" లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో స్పెషల్ జ్యూరీ అవార్డు కూడా అందుకున్నారు. అవగాహనతో కూడిన పద వినియోగం, శ్రావ్యమైన పద బలంతో కూడిన రచనలు ఆయన శైలికి ప్రధానంగా నిలిచాయి. ఆయన భక్తి గీతాలు ఆలయాల్లో, భజనల్లో ప్రతిరోజూ వినిపించేవే. ఆయన రచనలు కేవలం వినోదం గానీ, ఆధ్యాత్మిక అనుభూతికే పరిమితం కాకుండా, భావ వ్యక్తీకరణకు, తాత్వికతకు ఆవిష్కారంగా నిలిచాయి.

సంగీతం, పద సౌందర్యం రెండింటికీ సమాన ప్రాముఖ్యత ఇస్తూ రచించగల శక్తి ఆయనకు ప్రత్యేకత నిచ్చింది. సాహిత్య సేవలకు గుర్తింపుగా ఆయనకు 'నంది అవార్డు', 'తెలుగు యూనివర్శిటీ గౌరవ సత్కారం', సినారె అవార్డు, మల్లాది' స్మారక పురస్కారం, దాశరథి మెమోరియల్ అవార్డు, ఆత్రేయ అవార్డు, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం, రవీంద్రభారతి' లో గవర్నర్ సమక్షంలో అక్కినేని నాగేశ్వరరావుచే కవి సత్కారం వంటి అనేక పురస్కారాలు లభించాయి. ఆయనకు "గేయ కిరీటి", "లలితశ్రీ", "కవన ప్రజ్ఞ" వంటి బిరుదులు లభించాయి. నంది అవార్డ్స్ కమిటీ చైర్మన్‌గా, ఇంటర్నేషనల్ చిల్డ్రెన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యునిగా, "పాడుతా తీయగా" లాంటి కార్యక్రమాల జడ్జిగా కూడా ఆయన సేవలు అందించారు. వెయ్యికి పైగా లలిత గీతాలను రచించిన ఆయన, "కరీంనగర్ క్షేత్రాలు" అనే ఆడియో సీడీ ద్వారా భక్తి పరంగా ప్రాంతీయ క్షేత్రాలకు విశిష్టతను చాటారు. "వెలుగచ్చింది" అనే నాటకంలో తెలంగాణ భాష, యాస పట్ల ఆయనకు ఉన్న మక్కువను చాటి చెప్పారు. తెలంగాణ భూమికి సంగీతార్పణంగా "జయజయహే తెలంగాణ" అనే నృత్యరూపకం ద్వారా తన చారిత్రక భావనను ప్రతిబింబించారు. ఆఖరి దశలో అనారోగ్యంతో బాధ పడుతున్న కృష్ణ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 సెప్టెంబరు 6న మరణించారు. ఆయన మరణం తెలుగు గేయ సాహిత్య ప్రపంచానికి తీరని లోటు. కానీ ఆయన రచనలు, గీతాలు, పదాల సుగంధం పుస్తకాలుగా, ఆల్బములుగా, జ్ఞాపకాలుగా జీవించి ఉంటాయి. వడ్డేపల్లి కృష్ణ ఒక గేయ రచయితగా మాత్రమే కాక, భావ వేదనకు నిలయమైన కవిగా, సమాజ స్పందనలకు ప్రతిరూపమైన సృజన కర్తగా, సంగీతానికి సాహిత్య గంభీరతను నూరిన ప్రకాశమయమైన ప్రతిభావంతుడిగా నిలిచి పోతారు. ఆయన రచనలన్నీ భావితరాలకు శ్రావ్యమైన ఆదర్శంగా నిలవడం ఖాయం.

# పీఎం ప్రణయ్ పునరుజ్జీవం ఇచ్చేనా?

వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది, మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యం పైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరు వుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే... ప్రధానమంత్రి ప్రాణమ్ పథకం. 2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకంలో ముఖ్యమైన అంశం ఇన్‌సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్‌గా ఇస్తుంది. అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగిం చవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి. 2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రాణమ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500 టన్నుకు ప్రోత్సాహకం. 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటా యించబడ్డాయి. యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరి యా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించ గలవా? బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మ కం ఏర్పడిందా? అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధా రాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశిం చిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు. పునరుత్పాదక వ్యవసాయం అనేది ఫలిత-ఆధారిత ఆహార ఉత్పత్తి వ్యవస్థ, ఇది నేల ఆరోగ్యాన్ని పెంపొందించి వాతావరణం, నీటి వనరులతో పాటు జీవవైవిధ్యాన్ని రక్షిస్తుంది. పొలాల ఉత్పాదకతను లాభదాయకతను పెంచుతుంది. రసాయన ఎరువులపై సబ్సిడీ భారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సుమారు ?2.25 లక్షల కోట్లు ఉండటం గమనించదగ్గ విషయం, ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం (?1.62 లక్షల కోట్లు) కంటే 39 శాతం ఎక్కువ. 2012-13 నుండి 2021-22 వరకు నత్రజని ఎరువుల వినియోగం, ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గలేదని చూపిస్తుంది. అయితే, సబ్సిడీ బిల్లు గణనీయంగా పెరిగింది. కాబట్టి, ప్రాణమ్‌ను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వం సబ్సిడీ బిల్లులను, ఆర్థిక లోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రసాయన ఎరువులపై సబ్సిడీలను క్రమంగా తొలగించడం ప్రత్యామ్నాయ లేదా బయో-ఎరువుల స్వీకరణను ప్రేరేపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి, రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి. రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజె క్టులు ఏర్పడాలి. ఐ.ఎఫ్.ఎం.ఎస్, ఈ.ఎఫ్.ఎం.ఎస్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి. రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూని వర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి. ఈ పథకం సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుం ది. ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి సంకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది, భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది. మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు.

# మానవతావాది మండలి వెంకట కృష్ణారావు

తెలుగు ప్రజల మధ్య నిస్వార్థత, నిష్కల్మషత, నిబద్ధత అనే మూడింటి సమ్మేళనంగా వెలిగిన మహా వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు. రాజకీయ నాయకుడిగా, సాంస్కృతిక చైతన్యంగా, భాషా సేవకుడిగా, మానవతా దృక్పథంతో జీవించిన వ్యక్తిత్వం అత్యంత విలక్షణమైనది. కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలంలోని మోదుమూడి గ్రామంలో 1926 ఆగస్టు 4న జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సత్యం, ధర్మం, విద్య, సేవ అనే గుణాల ప్రభావంతో నిర్మాణమైన కుటుంబంలో పెరిగారు. తండ్రి మండలి వెంకట సుబ్బయ్య గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయడం వల్ల విద్యతోపాటు సేవా భావన పట్ల గాఢమైన అభిరుచి పెరిగింది. గ్రామీణ వాతావరణంలో బాల్యం గడిపిన ఆయన చిన్నతనంలోనే తెలుగు భాషపై, సాహిత్యంపై, నాటక కళలపై మక్కువ పెంచుకున్నారు. ప్రాథమిక విద్య తరువాత గుంటూరులో ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బి.ఎ. ఆనర్స్ (తెలుగు)లో పట్టా సాధించారు. విద్యార్థి దశ నుంచే ఆచరణాత్మక భావజాలంతో సాహిత్య విమర్శ, నాటకరంగం, ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు. స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ రంగంలో అడుగుపెట్టి యువ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పదవుల కోసం కాక, ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని ఆ రాజకీయాన్ని ఓ మార్గంగా మార్చుకున్నారు. 1962, 1967, 1972, 1978 సంవత్సరాలలో వరుసగా నాలుగు సార్లు అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలవడం ఆయన ప్రజాదరణకు నిదర్శనం. నిస్వార్థ నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అపారమైన అభిమానంతో ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విలక్షణంగా నిలిచారు. 1972 నుండి 1978 వరకు విద్యా మరియు సాంస్కృతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు మెరుగుపర్చేలా, విద్యా నిధులను పెంచేలా, బోధనా విధానాల్లో మార్పులు చేయడంలో ఆయన గొప్ప శ్రమ చేశారు. గురుకుల విద్యాలయాల స్థాపన, అనాథ బాలబాలికల వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేశారు. అంతేకాకుండా పాఠ్య పుస్తకాల్లో తెలుగు మాధుర్యాన్ని పటిష్ఠంగా నిలిపే దిశగా వ్యవస్థాపక చర్యలు చేపట్టారు. సాంస్కృతిక శాఖా మంత్రిగా ఆయన చేసిన సేవలు తెలుగు భాషా సంస్కృతికి చిరస్థాయిగా నిలిచేలా చేశాయి. తెలుగు నిఘంటువుల రూపకల్పనకు ప్రభుత్వం స్థాయిలో ప్రోత్సాహం కల్పించారు. పాఠశాలలలో తెలుగు అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు, నాటక కళల ప్రోత్సాహానికి నిధుల కేటాయింపు వంటి చర్యలు ఆయన కృషిలో భాగం. తెలుగు భాషాభిమానిగా ఆయన చూపిన తపన అసాధారణమైనది. 1975లో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలను విజ్ఞాన, సాంస్కృతిక మహా కార్యక్రమంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను ఏకతాటిపైకి తెచ్చిన ఈ మహాసభల అనంతరం స్థాపించబడిన అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం స్థాయిలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆయన దూరదృష్టికి ప్రతీకగా నిలిచింది. ఆయన స్థాపించిన "జగతి" అనే సంస్థ వేదికగా నాటక రంగానికి అపూర్వ సేవలు అందించారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన కళాకారులను ప్రోత్సహిస్తూ అనేక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కళ అంటే కేవలం వినోదమేగాక, విలువల బోధనా మాధ్యమమన్న అవగాహనతో ఆయన కళారూపాలను ఎంపిక చేసుకున్నారు. వ్యక్తిగతంగా ఆయన నాటక రచయితగా, ప్రదర్శకునిగా ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించారు. సాహిత్యంపై ఆయనకు ఉన్న అవగాహన, భాషాపట్ల ఉన్న ప్రేమ ఆయన రచనల్లో స్పష్టంగా ప్రతిఫలించాయి. "సాహిత్యసేవ", "మాజీమంత్రి ఆత్మకథ" వంటి రచనలు ఆయన అనుభవాల సంకలనం మాత్రమే కాదు, తెలుగు సమాజానికి ఓ దర్పణం. మహా భారతంపై ఆయనకు ఉన్న లోతైన అధ్యయనం ద్వారా



# మద్యం స్కాంలో వైసీపీ నేతలు చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందే..

- అధికారం పోయాక వైసిపి నేతలకు మతి భ్రమించింది
- దారా యేసురత్నం విమర్శ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మద్యం స్కాంలో అంతిమ లబ్ధిదారున్ని తొందర్లోనే సిట్ అరెస్టు చేస్తుందని కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, జగ్గంపేట టిడిపి సమన్వయకర్త దారా యేసురత్నం అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం దేవి చౌక్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అధికారం కోల్పోయిన తర్వాత వైసిపి నేతలకు మతి భ్రమించిందని ఎద్దేవా చేశారు. వెంకటేశ్వర యూనివర్సిటీలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చంద్రబాబు కంటే రెండు సంవత్సరాల జూనియర్ అని తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చంద్రబాబుపై దాడి చేశారని వైసీపీ నేతలు చెబుతున్నారని, అది పచ్చి అబద్ధం అని అన్నారు. ఇంతకంటే నీచమైన వ్యాఖ్యలు ఏమైనా ఉంటాయా అని ప్రశ్నించారు. ఆ రోజుల్లో విద్యార్థి నాయకుడిగా చంద్రబాబు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. ఇదే నిజమైతే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎప్పుడో బహిరంగ చెప్పి ఉండేవారని తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడు తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి మొన్న సెంట్రల్ జైలు ముందు మేము కాంట్రాక్టులు చేసి అభివృద్ధి చెందామని చెప్పారని అన్నారు. ఆ కాంట్రాక్టులు ఎవరి హయాంలో చేశారు...?ఎలా అభివృద్ధి చెందారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. 1995, 1999, 2014 లో చంద్రబాబు సీఎంగా పని చేశారని అన్నారు. గతంలో మూడుసార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఆయనపై ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని తెలిపారు. కానీ 2025లో సీఎం అయిన తర్వాత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకసారి వైసిపి నేతలు కూడా ఆలోచించాలని హితవు పలికారు. జైలులో ఎంపీ మిథున్ రెడ్డికి సౌకర్యాలు కల్పించడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారని, గతంలో మీ వైసీపీ నేత కొడాలి నాని ఏమన్నారో తెలుసా అని ప్రశ్నించారు. జైలు అంటే జైలు లాగా ఉంటుంది. జైలులో ఈగలు దోమలు తప్ప.. రంభ, ఊర్వశి, మేనక ఉంటారా అని అన్నారని వివరించారు. మరి ఇప్పుడు కూడా అంతే కదా అని అన్నారు. ఆధారాలు లేకుండా చంద్రబాబును 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధారాలతో దొరికిన మద్యం స్కాం నిందితులను ఈ ప్రభుత్వం విడిచిపెట్టదని హెచ్చరించారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు నగదును సిట్ స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. 12 బాక్సులో 11 కోట్లు ఎందుకు దొరికాయి అంటూ పేర్ని నాని వ్యాఖ్యానిస్తున్నారని అన్నారు. సిట్ అధికారులు చాలా స్పష్టంగా చెప్పారు 10 బాక్సులో 10 కోట్లు. ఒక బాక్స్ లో 70 లక్షలు మరో బాక్సులు 30 లక్షలు దొరికినట్లు సిట్ అధికారులు తెలిపారని వివరించారు. బాక్సులు సైజును బట్టి నగదు నింపుతారు. ఇది మీకు తెలియదు కాదని అన్నారు. అసలు మీరు మీ నిజాయితీని నిరూపించుకోవాలంటే బాక్సులు గురించి కాదు అందులో ఉన్న డబ్బులు గురించి చెప్పాలని డిమాండ్ చేశారు. మా కుటమి ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపడితే మీరు డైవర్షన్ పాలిటిక్స్ అంటున్నారని, ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటి....?మీ లిక్కర్ పాలసీ వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల ఉసురు కచ్చితంగా మీకు తగులుతుందని హెచ్చరించారు. మీ జీవితంలో మీరు ఎప్పుడు అధికారంలోకి రాలేరు.. కానీ మీరు చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందని అన్నారు. అంతిమ లబ్ధిదారున్ని తొందర్లోనే సిట్ అరెస్టు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

జర్నలిస్టుల ప్రధాన సమస్యలను విన్నమించిన జర్నలిస్టులు

జర్నలిస్టులకు పెన్షన్ పథకం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్




**అమలాపురం విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలను సోమవారం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి, జిల్లా కన్వీనర్ మట్టపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలన్నారు. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీహార్ తరహాలో మనరాష్ట్రంలోని జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సమాచార శాఖను బలోపేతం చేయాలన్నారు. జర్నలిస్టు డిమాండ్స్ డేను పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా కలెక్టర్లను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని కలెక్టర్ మహేష్ కుమార్ కు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తైనా ఇప్పటి వరకు అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 6వ తేదిన జరగబోయే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ చర్చించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పళ్ళ సూర్యప్రకాశరావు ( బాబ్జి ) మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారి సంక్షేమ అభివృద్ధికి, ఆరోగ్య బీమా సదుపాయాన్ని కల్పించాలని కోరారు. అమలాపురం ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కడలి రాజు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యవర్గ సభ్యులు హరి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తపేట ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు బాబులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించి త్వరగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సమయమంతుల హరి.ఎండి బషీర్, కడలి సూరిబాబు. పెయ్యల వెంకటేశ్వరరావు. రెడ్డి బాబు. ఆకుల సురేష్. పరమట భీమా మహేష్. బీసీఎన్ రవి. వెంకటేశ్వరరావు. వాకాడ బాబులు, గోసంగి శ్రీను, మోత వెంకటేశ్వరరావు , జోసెఫ్ , విత్తనాల నాగకిషోర్, మట్టపర్తి రాజు, మామిడి శెట్టి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సాకారం

కాజులూరు మండలంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** ప్రజల ఆశీర్వాద బలంతోనే ఏడాది కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన అందించారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం కాజులూరు మండలం అంద్రంగి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని తెలిపారు. వైకాపా గత ఐదేళ్ల కాలంలో దందాలు, అరాచకాలు, మోసాలు, ఆక్రమణలతో ప్రభుత్వ సమయాన్ని వృథా చేయడమే కాకుండా ప్రస్తుత, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి జనాల్ని మభ్యపెట్టేందుకు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు పలించవన్నారు. కూటమిని ఆదరించినందుకు ఏడాది పాలనలోనే ప్రజలకు మంచి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, మండల టీడీపీ అధ్యక్షుడు చావ్వాకులనారాయణమూర్తి, నీటిసంఘం అధ్యక్షులు పేపకాయల బాబ్జి, క్లస్టర్ ఇంచార్జ్ వనుం వీరబ్రహ్మం, పలివెల రాజు, గ్రామ టీడీపీ నాయకులు కే లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పులుగుమాటి విజయలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజుచౌదరి, జనసేన నాయకులు దేగల సతీష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీ పరిష్కార వేదికలో 250 అర్జీలు స్వీకరించిన కలెక్టర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు4:** ఆర్జీల పరిష్కారంలో నూటికి నూరు శాతం నాణ్యతతో పాటుగా నిర్దిష్టమైన స్పష్టత ఉండా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ గోదావరి పవన్ నందు జిల్లా కలెక్టర్ డా. ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ నిషా%శీ%తి అర్జీదారుల నుంచి సుమారుగా 250 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజా సమ స్యల పరిష్కర వేదిక కార్యక్రమం ద్వారా అందే ఆర్జీలను పారదర్శకంగా, జవాబు దారితనంతో నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరి ష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమవుతుందనే ఆశతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఆశ్ర యిస్తారన్నారు. ఆర్జీదారు డు పనితీరుపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రద ర్శించిన ఉపేక్షించబోనని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కార వేదిక లో నమోదు అయ్యే ఆర్జీల పరిష్కారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిశీలించి నిర్ణీత కాలపరి మితిలోగా పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఇన్చార్జి డిఆర్ఓ మరి యు ఆర్డీవో కే మాధవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కృష్ణ మూర్తి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ రాజేశ్వరరావు, జిల్లాస్థాయి అధికారులు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

# విశ్వంవాయిస్ కథనానికి స్పందన...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ఆగస్టు నాలుగో తేదీ సోమవారం విశ్వంవాయిస్ తెలుగు దినపత్రికలో వచ్చిన వీధి దీపాల పట్ల నిర్లక్ష్యం కథనానికి కదిలివచ్చిన మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది. స్థానిక వల్లూరు వారి వీధిలో సాయి జిరాక్స్ పక్కవీధిలో గత 15 రోజుల నుండి వీధి దీపం వెలగడం లేదని సంబందిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించకపోవడంతో అక్కడ నివాశిస్థులు చేసేది ఏమీ లేక విశ్వంవాయిస్ విలేఖరికి తమ సమస్యను విన్నవించుకోగా సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తే పట్టణంలో వీధి దీపాల సమస్యను పరిష్కర మార్గం ఉంటుందని పత్రికలో ప్రచురించగా మున్సిపల్ ఇంజనీర్ వారు స్పందించి పట్టణంలో పరిశీలించడం జరిగింది. తమ వీధిలో దీపంతో వెలుగు నింపారని రైలుగంటి సూర్యనారాయణ తమ ఆనందం వ్యక్తపరిచి విశ్వంవాయిస్ తెలుగు దినపత్రికకు, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## వీధి దీపాల పట్ల నిర్లక్ష్యం...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ సాక్షిగా వీధి దీపాల పట్ల కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేసిన పట్టించుకోని మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది. గత 15 రోజులుగా వల్లూరివారి వీధిలో సాయి జిరాక్స్ పక్క వీధిలో వీధిదీపం వెలగట్లేదని రాత్రి సమయంలో పక్కనే ఉన్న గుబురుపొదలులాంటి పిచ్చి మొక్కల నుండి విషపూరతమైన కిటకాలుతో పాటు పాములు కూడా రావడంతో భయభ్రాంతులకు గురవుతున్నామని మున్సిపల్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి అక్కడ నివాసితులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఇప్పటిదాకా చర్యలు శూన్యమని మున్సిపల్ ఆఫీస్ కి ఆమడ దూరంలో ఉన్న దీనికే పట్టింపులేదు మరి మండపేట పరిధిలో 30 వార్డులకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదాతలకు నిధులిస్తున్నాం..

- నీళ్లుస్తున్నాం..యంత్ర పరికరాలు ఇస్తున్నాం..
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి.



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నదాతలకు సంక్షేమం కోసం నిధులు ఇస్తున్నామని, వారికి ఇబ్బంది లేకుండా సాగునీరు అందిస్తున్నామని, వారికి అవసరమైన యంత్ర పరికరాలు సమకూరుస్తున్నామని పార్టీ సిద్ధాంతాల్లో రైతు సంక్షేమం పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉందని, అన్నదాతలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతే రాజు అని నమ్మే మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పేర్కొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని జేసీ ఎస్ చిన్నరాముడుతో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి అన్నదాతలకు చెక్కును ఇచ్చి ప్రారంభించి ఈ పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. మొదటి విడతలో ఒక్క రైతుకు రూ 5 వేలుతో పాటు కేంద్రం ఇచ్చే రూ.2 వేలుతో కలిపి మొత్తం రూ.7 వేలు జమ చేస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో పీఎం కిసాన్ పథకం ద్వారా 5,754 మంది రైతులకు రూ. 115.08 లక్షలు కాగా, అన్నదాత సుఖీభవ ద్వారా 5,730 మంది రైతులకు రూ. 286.50 లక్షలలను రైతుల తమ ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పథకాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా అన్నదాతలకు చూపించారు. రైతులు తమ సమస్యలను సభ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. అన్ని సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే గోరంట్ల స్థానిక అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి స్థానిక నాయకులు, రైతులతో కలిసి ధాన్యాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా గుండుచున్న చుట్టిందని ఈ విషయాన్ని కేంద్రమే స్పష్టంగా తెలియజేసిందని అన్నారు. రాష్ట్రం ఆర్థికలోటులో ఉన్నా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు, పేదలు, రైతులు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్న దాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు మూడు విడతలుగా రూ. 20 వేలు అందజేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తుందన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, ముద్రగడ జమ్మి, ఆదిమూలం సాయిబాబా, కొటికలపూడి వెంకటేశ్వరరావు, చిలుకూరు వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి రామకృష్ణ, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మల్లికార్జున రావు, తాసిల్దార్ ఎం సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్, ఏవో పద్మావతి, హార్టికల్చర్ హెచ్ ఓ లావణ్య, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# 2027 పుష్కరాలకు సర్వం సిద్ధం చెయ్యండి

అధికారులును అద్దేశించిన ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం 2027 సంవత్సరంలో జూలై మాసంలో ప్రారంభం కాను న్న గోదావరి పుష్కరాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన ఏర్పాట్లు చెయ్యాలని రెవెన్యూ డివిజనల్ అధి కారిని దేవరకొండ అఖిల డివిజన్ స్థాయి అధికా రులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డీవో అధ్యక్షతన డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులతో పుష్కరాలు నిర్వహణ ముందస్తు ఏర్పా ట్లపై ఆమె సమీక్షించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లా డుతూ డివిజన్ పరిధిలోని గోదా వరి నది వెంబడి ఉన్న స్నాన ఘట్టాలు అభివృద్ధికి అంచనాలు రూపొందించి సమర్పించాలని,పంచాయ తీరాజ్ జల వనరుల ఇంజ నీర్లు ఆదేశించారు. అదేవిధంగా స్నాన ఘట్టాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి పరచాలని,ఆదిశగా అంచనాలను రూపకల్పన చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్దేశిత కాలవ్యవధిలో అంచనాలను రూపొం దిస్తూ బడ్జెట్ మంజూరు కై సమర్పించాలని ఆదేశిం చారు. వివిధ శాఖల వారీగా గోదావరి పుష్కరాల నిర్వహణ సంబంధించి చేపట్టాల్సిన పనులపై ఆమె డివిజన్ అధికారులతో క్షుణ్ణంగా చర్చించి,తగు ఆదేశాలు జారీచేశారు. వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన పనులపై ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం అంచనాలు రూపకల్పన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బి,ఆర్డబల్యూఎస్, ఇరిగేషన్ ఇంజనీర్లు,ఫైర్ డిపార్టుమెంట్,ఫిషరీస్ డిపార్టుమెంటు, ఏపిఈపి డిఈసిఎల్ డివిజన్ స్థాయి ఇంజనీర్లు అధికారులు మండల తహసిల్దార్లు , ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన శిశువుకు గంటలోపే తల్లిపాలు పట్టించాలి



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 4:** పుట్టిన గంటలోపే శిశు వుకు తల్లి (ముర్రు)పాలు పట్టిం చాలని తల్లిపాలు అమృతంతో సమానమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆగస్టు 1 నుంచి వారం రోజులు పాటు తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ చేపట్టిన వారోత్సవాలు ప్రచార పత్రికలను ఆయన ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ తల్లి పాలు అత్యంత శ్రేష్ట మైనవి తల్లిపాలని శిశువులకు అమృతతుల్య మైనవన్నారు తల్లి పాలు జీవితకాలం పని చేసే టీకా గా భావించాలన్నారు, ప్రతి శిశువు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు, జ్ఞాపకశక్తి పెరిగేందుకు దోహదపడు తాయన్నారు ఆరునెలల పాటు శిశువుకు రోజు తల్లి పాలు తాగించాలని, ఈ పాలలో విటమిన్ ఏ అధిక మోతాదులో ఉండ డం వల్ల పిల్లల కళ్ళు ప్రకాశ వంతంగా ఉంటాయని 6 నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించా లన్నారు నీళ్లు, తేనె, గ్లూకోజ్ నీరు, జంతు వుల పాలు, బయట విక్రయించే పాలు వంటివి ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యం పాడవుతుం దని తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన పెంచాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదప డతా యన్నారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లి పాలు పట్టిం చాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదు గులకు ఉపయోగపడ తాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యా నికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందిం చాలన్నారు ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రా ముఖ్యతపై చర్చ జర గాలన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరగడానికి తల్లి పాలు ఎంతో దోహదపడ తాయన్నారు. ఈనెల ఒకటి నుంచి ఏడో తేదీ వరకు మండల, గ్రామస్థాయిల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించి, తలిపాల ప్రాము ఖ్యతపై ప్రపంచ తల్లిపాల వారం ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగుతుందనీ. తల్లి పాలు శిశువులకు ఎంత ముఖ్య మో, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవ గాహన కల్పించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యమ న్నారు. ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాలు ఒక ప్రత్యేకమైన థీమ్‌తో జరుగుతాయి. 2025 సంవత్సరానికి తల్లిపాలను ప్రాధాన్యతనివ్వండి స్థిరమైన మద్దతు వ్యవస్థలను సృష్టిం చండి అనే ఇతివృ త్తంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నా రన్నారు. ఈ థీమ్, కేవలం తల్లిపాలు ఇవ్వడం గురించే కాకుండా, తల్లులకు అవస రమైన అన్ని రకాల మద్దతు వ్యవస్థలను ఏర్పాటు చేయడంపై కూడా దృష్టి పెడుతుందన్నారు దీనిలో భాగంగా పనిచేసే చోట తల్లు లకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆరోగ్య నిపు ణుల సలహాలు, కుటుంబం సమాజం నుండి మద్దతు వంటి అంశా లను ప్రోత్సహించాలన్నారు. పోస్టర్ కేర్ ( తాత్కా లిక దత్తత )ఆరు సంవత్సరాలు పైబడిన 18 సంవత్సరాలు లోపు పిల్లలను రెండు సంవత్సరాల పాటు పెంచి తదుపరి శాశ్వతంగా దత్తత పొందే అవకాశం పోస్టర్ కేర్ ద్వారా కలుగు తుందన్నారు తల్లిదండ్రుల సంరక్షణ లేని పిల్లలకు తాత్కాలిక ఇల్లు మరియు సంరక్షణ అందిం చే వ్యవస్థ అన్నారు ఈ పిల్లలు వివిధ కారణాలవల్ల తమ కుటుంబాలలో ఉండ లేనప్పుడు పోస్టర్ కేర్ ఉపయోగపడు తుం దన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శాంత కుమారి సిడిపిఓలు సిబ్బంది పాల్గొ న్నారు.

## పడమరఖండ్రిక సొసైటీ చైర్మన్ గా పుత్సల శ్రీనివాస్...



**కపిలేశ్వరపురం మండలం... విశ్వంవాయిస్ న్యూస్...** కపిలేశ్వరపురం మండలం పడమరఖండ్రిక ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గా సీనియర్ టిడిపి నాయకులు పుత్సల శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. చైర్మన్ గా పుత్సల శ్రీనివాస్, డైరెక్టర్ లు గా కర్రి పార్వతి, మట్టా వెంకటరమణలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం వారందరినీ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారంతా ఎమ్మెల్యే వేగుళ్ళ కు కృతజ్ఞతలు తెలిపారు. నూతన చైర్మెన్ పుత్సల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. టిడిపి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు ప్రజల్లో తీసుకొని వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

**దాత కీర్తిశేషులు పుర్రె బుచ్చన్న జ్ఞాపకార్థం పుర్రె బుచ్చన్న ట్రస్టుఆర్థిక సాయం**



**జగ్గంపేట:విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నఅన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు పుర్రె బుచ్చన్న జ్ఞాపకార్థం పుర్రె బుచ్చన్న ట్రస్ట్ఆర్థిక సహాయంతో నిర్వహిం చిన ఈ అన్నా క్యాంటీన్ కు వారి కుటుంబీకులు హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మారిశెట్టి భద్రం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ప్రతిపక్షంలో ఉండి గత నాలుగు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు పుర్రె బుచ్చన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ క్రమక్రమంలో మారిశెట్టి భద్రం, వెంట్రప్రగడ శ్రీరామమూర్తి,వేములకొండ జోగరావు, దాపర్తి సీతారామయ్య, బోండా రాజేష్, పుర్రె వెంకటేశ్వర్లు, పుర్రె వీరసత్యనారాయణ, పుర్రే సూరన్న, పుర్రే వీర్రాజు, పుర్రే అర్జునరావు, చిక్కాల గొల్లబాబు, చిక్కాల లచ్చన్న, పుర్రే సత్తిబాబు, పుర్రే సత్యనారాయణ, పుర్రె సురేష్, మారిశెట్టి గంగ, కేంగం రామకృష్ణ, బొండా రాజేష్ ,కోడూరి రమేష్ , నేదూరి గణేష్, పలివేల యేసు, నాగిరెడ్డి అనిల్, కొండ్రోతు బుజ్జి, బచ్చు గోపి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటనియోజవర్గ అభివృద్ధి కమిటీలో భూపాలపట్నం ప్రసాద్ కు చోటు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ జ్యోతుల నవీన్ కుమార్, చైర్మన్ 13 మంది సభ్యులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రకటించడం జరిగింది. ఆ కమిటీలో కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన నియోజవర్గ టిడిపి నాయకులు వి వి బి ప్రసాదరావు ను నియోజవర్గ అభివృద్ధి కమిటీలో సభ్యుడిగా స్థానం కల్పించామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇర్రిపాకలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ప్రకటించారు. సందర్భంగా భూపాలపట్నం ప్రసాద్ ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా ముందుకు నడిపిస్తామని అన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులను ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట జీనుమణి బాబు, గండేపల్లి పోతుల మోహన రావు, కిర్లంపూడి వీరం రెడ్డి రామలింగేశ్వరరావు(కాశి బాబు) గోకవరం పిల్ల అర్జున సారధి (చంటిబాబు)**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సుదీర్ఘ సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా జగ్గంపేట కు చెందిన జీను మణిబాబు, గండేపల్లి మండల అధ్యక్షుడుగా సింగం పాలెం కు చెందిన పోతుల మోహనరావు, కిర్లంపూడి మండల అధ్యక్షుడిగా భూపాలపట్నం కు చెందిన వీరం రెడ్డి రామలింగేశ్వరరావు ( కాశి బాబు), గోకవరం మండల అధ్యక్షుడిగా వెదురుపాక చెందిన పిల్ల అర్జునసారథి (చంటిబాబు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరూ మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు నియోజకవర్గంలోని టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పార్టీ కోసం అహర్నిశలు పని చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ మండల కమిటీలు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు మండల పార్టీ అధ్యక్షులను మండల కమిటీలను ప్రకటించడం జరిగిందని మంగళవారం అనుబంధ కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన పార్టీ అధ్యక్షులను



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాజీ సొసైటీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జ్యోతుల అనీష్ నెహ్రూ పలువురు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో 18 శక్తి పీఠాల ప్రతిష్ఠాపన

**దుర్గమ్మ తల్లి ఆలయంలో వైభవంగా చండీహోమం, గణపతి హోమం**



**జగ్గంపేట:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలానికి చెందిన రామచంద్రపురం గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 18 శక్తి పీఠాల ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం ఉదయం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్ ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల సమన్వయంతో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ మొదటి అంతస్తులోని వనదుర్గ అమ్మవారి ప్రాంగణంలో, మహా చండీ హోమం, గణపతి హోమం సహా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆయనకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ప్రసాద్, వైస్ సర్పంచ్ రేవూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ సతిరాజు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పైలా దత్తయ్య, పొడుగు నరసింహం, పైలా గోవింద్, పసుపులేటి గొల్లయ్య, గంధం వెంకన్న, కొలమూరి బుజ్జి, గంధం శివ లు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించారు. భక్తి క్షేత్రమైన ఈ ఆలయానికి సుమారు ఐదు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా డేగల సతీష్ జన్మదిన వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** కాజులూరు మండల జనసేన పార్టీ నాయకుడు డేగల సతీష్ 39వ జన్మదిన వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు డేగలపేట, గొల్లపాలెం, ఆర్యవటం, విజయరాయుడుపాలెం, జగన్నాథగిరి, పెనుమళ్ళ, మంజేరు తదితర గ్రామాల్లో జనసైనికులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని కేక్ కటింగ్ లు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు సతీష్ ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా పేల్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి, కొల్లి హనుమంతరావు, చందాల ఆదినారాయణ, కుక్కల ఆంజనేయులు, జనసేన నాయకులు పుల్లెపు ఆనంద్, పుల్లెపు సురేష్, ఎరుబండి నాని, నాగార్జున, యరకం నాగేశ్వరావు, చందాల త్రిమూర్తులు, మేడిశెట్టి వీరబాబు, చందాల వీరబాబు, పుల్లెపు శ్రీను, సూదికొండ శ్రీను, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా పంటను నమోదు చేయించాలి



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం లో గల రైతుసేవా కేంద్రం నందు వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ, ఉద్యాన సహాయకులు సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు చేసారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసేందుకు ప్రభుత్వం వారు మరో అవకాశం కల్పించారని, ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సొంత భూమిలేని కౌలు రైతులకు కనీసం ఒక ఎకరం సాగుదారు పత్రం పొందాలని, పంట నమోదు చేసుకున్న కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వరిస్తుందని అన్నారు. ప్రతి గ్రామం లోనూ రైతులు పంట నమోదు చేయించుకోవాలని, అదేవిధంగా ఆగస్టు 15 పంట భీమా కోసం రైతు వాటా చెల్లించేందుకు చివరి తేది అని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు గురించి సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్ సమావేశంలో తెలిపారు.

## పనిచేయని ఫోన్లు మాకొద్దు ఐసీడీఎస్ సిబ్బంది ఆందోళన



**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలోని గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల అంగన్వాడీ సిబ్బంది సోమవారం ఐసీడీఎస్ కార్యాలయానికి చేరుకొని పనిచేయని ఫోన్లు మాకొద్దు అంటూ నినాదాలు చేశారు. 2022లో అందించిన 2జీ స్మార్ట్‌ఫోన్లు పనిచేయకపోవడంతో, అవి ఉపయోగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఫోన్‌లలో యాప్‌లు పని చేయడం లేదని, గర్భిణీలు, బాలింతల వివరాలు నమోదు చేయడంలో సమయం తలెత్తుతోందన్నారు. ఫేస్ యాప్‌లో రిజిస్ట్రేషన్ గంటల తరబడి సమయం పడుతోందని విన్నవించారు. 5జీ ట్యాబ్‌లు అందిస్తే తాము సమర్థంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రాజెక్టు పరిధి అధ్యక్షురాలు సిహెచ్. రత్నం, కార్యదర్శి సుజాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ క్రీడా పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక



**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్.** రాష్ట్రస్థాయి సౌత్ జోన్ క్రీడా పోటీలకు మాదపట్నం జడ్పీ పాఠశాలకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు టి.మురళీకృష్ణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న పెద్దాపురం మహారాణి కాలేజీ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారన్నారు. వీరు అండర్ - 18 విభాగంలో డి. రాజేష్ (1000 మీ) ప్రథమ స్థానం, ఎన్. యుగేష్ (400 మీ) ద్వితీయ స్థానం, అండర్-14 విభాగంలో ఆర్.పవన్ గణేష్ (జావెలిన్) ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులకు నిరంతరము క్రీడా శిక్షణ ఇచ్చే వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. గోవిందు తర్ఫీదు ద్వారానే విద్యార్థుల విజయం సాధిస్తున్నారని ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి శివరామకృష్ణ, ఉప మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



# వాహనాల గ్రీన్ టాక్స్ తగ్గించి నందుకు ....
# చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభకు ఘన పౌర సన్మానం

వాహన యజమానుల సమస్యను పరిష్కరిస్తా - ఎమ్మెల్యే

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ది కత్తిపూడి మోటర్ లారీ ఓనర్స్ ఆపరేటర్స్ యూనియన్ సభ్యుల జీవనభృతి, లారీ రవాణా వ్యాపార సంబంధ సమస్యలను పరిష్కరిస్తానని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హామీ ఇచ్చారు. నిజానికి ఈ యూనియన్ కార్యకలాపాలు, వ్యాపారం విషయాలపై నాకు అంతగా పరిజ్ఞానం లేదు. ఐనప్పటికీ తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె మాట ఇచ్చారు. లారీలు వగైరా తదితర వాహనాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణాశాఖ సాలీనా విధించే గ్రీన్ టాక్సును గణనీయంగా తగ్గిస్తామని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్.డి.ఎ. కూటమి పార్టీలు ఇచ్చిన వాగ్దానాన్ని అధికారం చేపట్టాక అమలు చేస్తున్నందుకు వాహన యజమానుల్లో సంతోషం, కృతజ్ఞతలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని ది కత్తిపూడి మోటర్ లారీ ఓనర్స్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో గ్రీన్ టాక్స్ రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు పేరుతో సోమవారం కృతజ్ఞతాభినందన సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభను ప్రభుత్వం తరపున ఘనంగా సన్మానించారు. ఆమెకు పూల దండలను బహుకరించి, శాలువాలను కప్పి ఘన పౌర సన్మానాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును వక్తలు గుర్తు చేస్తూ ఆమెను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. పలు లిఖిత అర్జీలను ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం సభికులకు ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. లారీల రవాణా వ్యాపారం జీవన భృతి, జీవనోపాధికి సంబంధించినది కాబట్టి ఈ తరహా కార్యకలాపాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలి. జిల్లాతో పాటు రాష్ట్రం దాటి వెళుతున్నారు. సరకులను వాహనాల్లో రవాణా చేస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అభివృద్ధిలో మునుముందుకు వెళ్ళాలని సూచించారు. గతంలో ఈ యూనియన్ ఎన్నికల సందర్భంగా కూడా రాజకీయ పార్టీల పట్టింపు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని



సూచించానని, ఆ విధంగానే ఎన్నికలు సజావుగా జరిగాయని ఆమె పేర్కొన్నారు. ఎన్.డి.ఏ. కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందని, ఆ క్రమంలో లోనిదే ఈ గ్రీన్ టాక్స్ ఒకటని అన్నారు. దీని వల్ల వాహన యజమానులుగా మీకు మేలు జరుగుతుందని వ్యక్తం చేస్తున్న సంతోషాన్ని చూసి నిజంగా నాకు కూడా చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ యూనియన్ ప్రస్తుత కార్యాలయం జాతీయ రహదారుల విస్తరణలోకి పోతోందని, కొత్త కార్యాలయానికి ప్రభుత్వ స్థలం కావాలని కోరిన కోరికను అధికారులతో మాట్లాడి ప్రభుత్వ స్థలం కేటాయింపునకు, వాహనాల పార్కింగు సమస్యను పరిష్కరిస్తా అన్నారు. పార్కింగ్ విషయమై హైవే అధికారులతో గతంలో ఓసారి మాట్లాడి పరిష్కరించాను. మళ్ళీ రెండోసారి కూడా మాట్లాడతా నన్నారు. అలాగే కత్తిపూడి యూనియన్ కు ప్రత్తిపాడు యూనియన్ తో వ్యాపార సంబంధ అంతర్గత సమస్యలపై కూడా ఆ యూనియన్ నాయకులతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మీరు ఏ నమ్మకంతో నాకు ఎమ్మెల్యే బాధ్యతను అప్పగించారో ఆ నమ్మకాన్ని వచ్చే కాలంలో కూడా నిలబెట్టుకుంటానని ఆత్మ విశ్వాసంతో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రకటించారు. జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయి ప్రియా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ కత్తిపూడి లారీ యూనియన్



నూతన భవన నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ ప్రస్తుత అధ్యక్షుడు గౌతు కన్నారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కృతజ్ఞతాభినందన పౌర సన్మాన సభలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యూనియన్ అధ్యక్షుడు దుగ్గన నాగరాజు (బాబ్జి), కాకినాడ జిల్లా లారీ యూనియన్ ఉపాధ్యక్షుడు గౌతు అర్జుబాబు, కత్తిపూడి యూనియన్ మాజీ అధ్యక్షులు గౌతు సుబ్రహ్మణ్యం (నాగు), తెలుగు దేశం పార్టీ శంఖవరం మండల అధ్యక్షుడు బద్ది రామారావు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ), లారీ యజమాని సాధనాల లక్ష్మీబాబు తదితరులు ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రీన్ టాక్స్ ను రూ. 25,000 వరకూ పెంచి తడిపి మోపెడు చేస్తే ప్రస్తుత ఎన్.డి.ఏ. ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానం ప్రకారం దానిని గణనీయంగా తగ్గించి, సుమారు రూ 1,500 - 3,000 మధ్య స్థిరీకరించింది. అంతే తప్ప పూర్తిగా రద్దు చేయలేదు. ఈ వాస్తవాన్ని విస్మరించి కనీస ప్రాథమిక అవగాహన కూడా లేకుండా పూర్తిగా రద్దు చేసినట్టుగా అత్యధికుల ప్రసంగాలు కొనసాగడం ఓ విశేషం. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబి), జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, విజయవాడ డివిజన్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 22ఎ జాబితా నుంచి తొలగించాలని కలెక్టరికి వినతి.....



**కాకినాడకలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ అర్బన్ పరిధిలోని పలు నివాస ప్రాంతాలను, గృహాలను నిషేధిత 22ఎ జాబితాలో ప్రభుత్వం ఉంచిందని దాన్ని తొలగించి తిరిగి రెవెన్యూ రికార్డుల్లో యధావిధిగా ఉంచాలని పలువురు సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందించారు. కాకినాడ గైగల పాడు ఉషోదయ మార్టు వద్ద ఉన్న 1. 60 ఎకరాలు, విద్యుత్ నగర్ వినాయకుడి ఎదురుగా ఉన్న 2. 72 ఎకరాలు, వత్సవాయి సుబ్బరాజు కాలనీలో ఉన్న 27 ఫ్లాట్లను, ఎస్వీ రంగారావు విగ్రహం దగ్గర ఉన్న 550 చదరపు గజాలను సుమారు 20, 30, 40 ఏళ్ల నుంచి క్రితం కొనుగోలు చేశామని ఆ యజమానులు కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి తెలిపారు. అనంతరం వారు దీనికి సంబంధించిన విషయాలను విలేకరులకు తెలియజేశారు. తాము సుమారు 40 ఏళ్ల క్రితం ఈ ప్రాంతాలలో స్థలాలను, ఫ్లాట్లను కొనుగోలు చేశామన్నారు. అప్పటినుంచి తాము ఆయా నివాసాలలో ఉన్నామని ప్రస్తుతం అవసరాలైన అనారోగ్య, పిల్లల వివాహ, ఇతర అవసరాల ఖర్చులకు వాటిని విక్రయించుకుందామనుకుంటే ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందని అందువల్ల వాటిని విక్రయించుకోలేకపోతున్నామన్నారు. తక్షణమే ఆ జాబితా నుండి తొలగించి న్యాయం చేయాలని యజమానులు పి నాగమణి, వీ నరసింహారాజు, ఎస్ఎస్ఎస్ నాయుడు, ఇవీఎస్ చౌదరి, కే గణేష్ రావు, వి నాగేంద్రరావు, షేక్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక గురువు గరికిపాటి నరసింహారావు ప్రసంగాలు ఉత్తేజాన్నిస్తున్నాయి....

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** మీరు చేస్తున్న ఆధ్యాత్మిక ప్రసంగాలు ఎంతో ఉత్తేజాన్నిస్తున్నాయని తద్వారా ఎంతోమందికి విజ్ఞానం లభిస్తుందని ప్రవచనకర్త గరికపాటి నరసింహ రావుతో జిల్లా యువజన సంఘాల సమాఖ్య కార్యదర్శి గేదెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఒక కార్యక్రమం నిమిత్తం



కాకినాడ సూర్యకళా మందిరానికి వచ్చిన గరికపాటిని గేదెల మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తేజితతో కూడిన ప్రసంగాలను ఆధ్యాత్మికంగా వివరిస్తున్న గరికపాటిని గేదెల అభినందించారు.

# .తప్పుడు సర్వే నెంబర్లతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన భూములను రిజిస్ట్రేషన్లు చేయించిన వారిపై చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనమాడి కొండబాబు....

**కాకినాడ కలెక్టరేట్ :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని చీడీలపొర మరియు పోర్టు పరిసర ప్రాంతాల్లో కోట్లు విలువ చేసే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూములను, గత ప్రభుత్వపు రాజకీయ నాయకుల కనుసన్నల్లో తప్పుడు పత్రాలను సృష్టించి రెవెన్యూ మరియు రిజిస్టర్ కార్యాలయాల నందు తప్పుడు సర్వే నెంబర్లతో భూములను రిజిస్ట్రేషన్లు చేయించిన వారిపై చర్యలు చేపట్టాలని కోరుతూ శాసనసభ్యులు వనమాడి కొండబాబు సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చీడీలపొర మరియు పోర్టు పరిసర ప్రాంతాల్లో కోట్లు విలువ చేసే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూములను, గత ప్రభుత్వపు రాజకీయ నాయకుల కనుసన్నల్లో తప్పుడు పత్రాలను సృష్టించి రెవెన్యూ మరియు రిజిస్టర్ కార్యాలయాల నందు తప్పుడు సర్వే నెంబర్లతో భూములను రిజిస్ట్రేషన్లు చేయించారని, మరల అవే దస్తా వేజులను దర్జాగా బయటకి తిప్పుతూ అమాయక ప్రజలకు అంటకట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, చీడీలపొరలో గల సర్వే నెంబరు. 112, 182, 199/6/1 లో సుమారు యాభై ఎకరాల భూమిని, కాకినాడ ఆర్డిఓ కేసిన అమ్మిరాజు, గంటి గన్నయ్య, ఎం సత్యనారాయణ మరియు పోలిశెట్టి వెంకట రమణ గార్లకు నిరభ్యంతర పత్రము ఇచ్చినట్లుగా తప్పుడు దస్తావేజులు సృష్టించి, చీడిలపొరలోని ప్రభుత్వానికి చెందిన పోరంబోకు, జిరాయితి భూములను చూపించి,





బయటి వ్యక్తులకు అమ్ముతున్నారని, కాకినాడ పోర్టుకి సంబంధించిన ఆర్.ఎస్.నెం.364/2, ఆర్.ఎస్.నెం.2004 సుమారు 79 ఎకరాల భూమికి రెండు పార్టీలకు చెందినదిగా అందులో ఒకరు బెంగుళూర్ కు చెందిన వ్యక్తిదిగా దస్తావేజు సృష్టించారని, మరొకటి కొంతమంది కలిసి వారికీ చెందినదిగా మరొక దస్తావేజు సృష్టించారని ఒక భూమిని విడివిడిగా రెండు దస్తావేజులు సృష్టించినారని, అలాగే కాకినాడ సాంబమూర్తి నగర్ నందు గల కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూములను చదును చేసి ప్రైవేటు జరాయితీ భూములుగా సర్వే నెంబర్లు మార్పించి లే-అవుట్లు చేశారని, గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొంతమంది అధికారుల అండదండలతో తప్పుడు సర్వే నెంబర్లతో పత్రాలను తారుమారు చేసి వేరు వేరు చోట్ల రిజిస్టర్ ఆఫీసు ల నందు తప్పుడు



రిజిస్ట్రీ చేయించడమే కాకుండా వాటిని తొందరగా సామాన్య వ్యక్తులకు అమ్ముటకు ఒక ముఠా ప్రయత్నిస్తుందని, తప్పుడు సర్వే నెంబర్లతో భూములను రిజిస్ట్రేషన్లు చేయించిన వారిపై విచారణ జరిపించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ భూములను తగిన చర్యలు తీసుకొని వారు సృష్టించిన తప్పుడు దస్తావేజులను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, వి వై ఏసుదాసు, తుమ్మల రమేష్, బచ్చు శేఖర్, కొల్లా బత్తుల అప్పారావు, పలివెల రవి అనంత కుమార్, ఒమ్మి బాలాజీ, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, పంతాడి రాజు, చింతా పేరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానంతో పేదవారికి విద్య దూరం

....ఎమ్మెల్సీ బొర్రా గోపీ మూర్తి....

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా ప్లీనరీ సమావేశాలు స్థానిక కచ్చేరి పేట యూటీఎఫ్ హోమ్లో రెండో రోజు జిల్లా అధ్యక్షుడు జి శ్రీకాంత్ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్ఎల్సి బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ దేశంలో





నూతన జాతీయ విద్యా విధానం వచ్చిన తర్వాత విద్య పేదవారికి అందరిదాక్షగా తయారైందని విమర్శించారు. దేశంలో ఎక్కడా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయకపోయినా మన రాష్ట్రంలో నూతన జాతి విద్యా విధానంలో అమలు చేస్తూ ప్రభుత్వ బడులను మూసివేస్తున్నారని విమర్శించారు. విద్య రంగంలో నూతన జాతీయ విధానం, మూడు సీలు విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం కోసం దేశంలో ఎస్ఎఫ్ఐ ఒకటే సమరశీల పోరాటం నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం కోసం ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరికం తగ్గిస్తామని చెప్పి పి ఫోర్ విధానాన్ని ప్రవేశపెట్టి మొత్తం వ్యవస్థలను ప్రైవేటు పరం చేయడం కోసం చూస్తుందని అందులో భాగంగానే విద్యను కూడా ప్రైవేట్ పరం చేయడం కోసం ఆలోచన చేస్తుందని ఎమ్మెల్సీ గోపీ మూర్తి విమర్శించారు.

**ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీలో పలువురు చేరిక**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు కాకినాడలో రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ సమావేశాలు రెండో రోజు యుటిఎఫ్ హోమ్లో జరిగిన సమావేశంలో నూతన జిల్లా కమిటీలోకి జిల్లా సహాయ కార్యదర్శిలుగా లోవరాజు (పిఠాపురం), అమృత (కాకినాడ), మణికంఠ (ప్రత్తిపాడు)జిల్లా కమిటీ సభ్యులుగా ఉదయ్ కుమార్(తుని), రవి(సామర్లకోట) అవకాశం లభించింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు జి శ్రీకాంత్, ఎమ్ గంగాసూరిబాబు తెలియజేశారు.

# కాకినాడలో కదంతొక్కిన జర్నలిస్టులు....

....ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే....

.....కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో, నిరసన...

....జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు....

....కలెక్టర్ కు వినతిపత్రం అందజేత....

**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో జర్నలిస్టులు కదం తొక్కారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పిలుపు మేరకు సోమవారం డిమాండ్స్ డే నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు కలెక్టరేట్ కు చేరుకొని అక్కడ నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో సమయంలో ట్రాఫిక్ ఎక్కువగా చేరుకోవడంతో అక్కడ ఉన్న పోలీసులు జర్నలిస్టులను సమన్వయం చేస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిరసన తెలియజేయాలని తెలపడంతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం కలెక్టర్ షన్మోహన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీఓలు విడుదల చేస్తూ దానిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. చివరికి అక్రిడిటేషన్లు ప్రతీ ఏడాది ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. అనేక రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సదుపాయం ఇస్తున్నందున ఇక్కడ కూడా వెంటనే అమలు చేయాలని, ఇప్పటికైనా జిల్లాలోని జర్నలిస్టులు అందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వెంటనే అక్రిడిటేషన్ల జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎండి అధికార్, జి. శోభన్ బాబు, డి శ్రీధర్, పుర్రే త్రినాధ్, వల్లూరి నానాజీ, బాబీ, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు వీరభద్రరావు, కార్యదర్శి





పండు, పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షులు సత్య, పెద్దాపురం నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి, తుని నియోజకవర్గ నాయకులు బి. ప్రవీణ్, పడాల ప్రసాద్, లోవరాజు, తాళ్ళరేవు నాయకులు మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు మద్దతు...

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) చేపట్టిన డిమాండ్స్ డే కు వైసిపి జిల్లా నాయకులు మద్దతు ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సంక్షేమంపై అంతా తయారు చేశారని, కానీ మరలా వైసిపి ప్రభుత్వం రాకపోవడంతో కనీసం తయారు చేసిన ఫైల్ ను చూసేందుకు కూటమి ప్రభుత్వానికి సమయం లేకపోవడంతో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని, జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని జర్నలిస్టుల ఆందోళనకు వైసీపీ తరపున మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. మద్దతు ప్రకటించిన వారిలో వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీతవిశ్వనాథ్, మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు







ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు కాకినాడ సిటీ వైసిపి నాయకులు ఉన్నారు.

## సివిల్ సర్వీస్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థుల కృషి చేయాలి....



**కాకినాడ జేఎన్టీయూ :విశ్వం వాయిస్ న్యూస్** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లో ప్రారంభమైన దీక్షారంబ్ రెండు వారాల ఇండక్షన్ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరం విద్యార్థులకి ఈనెల 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరగనుంది. మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకి ఇండక్షన్ ప్రోగ్రామ్లో భాగంగా ఈరోజు సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీ వి. వి. లక్ష్మీనారాయణ, ఐపిఎస్ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చియున్నారు.లేటెస్ట్ టెక్నాలజీలపై పోకస్ చేయాలని, భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీకి తగినట్లుగా ఉద్యోగ అవకాశాల కోసం మరియు సివిల్ సర్వీసెస్ సాధించడానికి ఇప్పటి నుంచే మంచి ప్రణాళికలు వేసుకుని కృషి చేయాలని సూచించారు. యువత స్మార్ట్ ఫోన్, చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా లైబ్రరీ, క్రీడా వసతులను వినియోగించుకుని భవిష్యత్తులో యూనివర్శిటీకి మరియు భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ సిఎస్ఆర్ కె. ప్రసాద్ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మోహన్ రావు , వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ జివిఎస్ఆర్. దీక్షితులు , ప్రొఫెసర్ ఎం.స్వరూపారాణి , కో-ఆర్డినేటర్లు డాక్టర్ వి. జయప్రసాద్ , డాక్టర్ జి. శ్యామ్కుమార్ , డాక్టర్ ఎస్. సత్యవేణి పాల్గొన్నారు.

## నెట్వర్క్ పనిచేయని స్మార్ట్ ఫోన్లు మాకొద్దు....

.....సిడిపిఓ కార్యాలయంలో తిరిగి ఇచ్చేసిన అంగన్వాడి ఫోన్లు....

...ముఖచిత్రం యాప్ రద్దు చేయాలి....



కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాకినాడ రూరల్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న తొమ్మిది సెక్టార్ల అంగన్వాడిలు నెట్వర్క్ లేని స్మార్ట్ ఫోన్లు సిడిపిఓ కార్యాలయం లో తిరిగి ఇచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు పి. వీరవేణి, ఎ. వీరమణి మాట్లాడుతూ నెట్వర్క్ పనిచేయని ఫోన్ లతో 11 యాపుల భారంతో పనిచేయలేక ఫోన్లు తిరిగి సిడిపిఓ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన స్మార్ట్ ఫోన్ లో నెట్వర్క్, నెట్ ఇతర సౌకర్యాలు లేక రిపోర్టులు సక్రమంగా అందించక అధికారులు వేధింపులు ఎక్కువవుతున్నాయి అన్నారు. అంగన్వాడి సెంటర్లో రికార్డులో రాసి లబ్ధిదారులకు పోస్టుకాహారం అందజేస్తామన్నారు. సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి టి. రాజా మాటా ్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యాప్ లు భారం తగ్గిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని విమర్శించారు. చంద్రబాబు పాలన విజన్ ఉంటుంది కానీ అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లో నెట్వర్క్ ఉండటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు సత్యవేణి, రాజేశ్వరి, లక్ష్మి, తనుజ, వరలక్ష్మి, భవాని, అచ్చిర త్నం, నాగజ్యోతి, సురేఖ, చామంతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు ముద్దు-పోతపాలు వద్దు....



**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా కాకినాడ జిజిహెచ్ నుండి జిల్లా పరిషత్ కూడలి వరకు ఐసిడిఎస్, ధాత్రి స్వచ్ఛంద సంస్థ, నర్సింగ్ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఐసీడీఎస్ పీడీ సిహెచ్ లక్ష్మీ, జిజిహెచ్ పిడియాట్రిక్ హెచ్ఓడి డా.మాణిక్యాంబ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పడితే బిడ్డ జీవితాంతం పూర్తి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శిశువు మెదడు వృద్ధి చెందుతుం దని, రోగనిరోధక శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటుందన్నారు. తల్లికి కూడా ఆరోగ్యం చేకూరుతుందన్నారు. వారోత్సవాలు సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ధాత్రి మిల్క్ బ్యాంక్ మేనేజర్ శివ మాధవ్ నర్సింగ్ సూపరిండెంట్లు, సూసేన ఫౌండేషన్ ప్రతినిధులు, రోటరీ, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆక్రమించిన భూమిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు.

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్.** ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండల పరిధిలోగల సుంకరపాలెం గ్రామంలో యానం ద్రాక్షారామ రోడ్డులో గల సుంకరపాలెం గ్రామంలో డ్రైనేజ్ పోరంబోకు స్థలం కబ్జా నేపథ్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మోపురి వెంకట రెడ్డి నాయుడు ఆధ్వర్యంలో ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వచ్చిన గ్రామస్తులు సర్పంచ్ టెల్లపూడి నాగేశ్వరరావు పై ఆయా అంశాల విభాగాలపై మరో మూడు ఫిర్యాదులు చేశారు. గ్రామంలో సర్వేనెంబర్ 123, 125 లోగల డ్రెన్ పోరంబోకు 120 సెంట్ల స్థలం గత కొన్ని నాళ్లుగా ఆక్రమణకు గురైంది. దీన్ని గమనించిన గ్రామ ప్రజలు గ్రీన్ ట్రిబ్యునల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారిక లెక్కల ప్రకారం మొత్తం భూమి పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండల పరిధిలోగల సుంకరపాలెం గ్రామంలో యానం ద్రాక్షారామ రోడ్డులో గల సుంకరపాలెం గ్రామంలో డ్రైనేజ్ పోరంబోకు స్థలం కబ్జా నేపథ్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మోపురి వెంకట రెడ్డి నాయుడు ఆధ్వర్యంలో ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వచ్చిన గ్రామస్తులు సర్పంచ్ టెల్లపూడి నాగేశ్వరరావు పై ఆయా అంశాల విభాగాలపై మరో మూడు ఫిర్యాదులు చేశారు. గ్రామంలో సర్వేనెంబర్ 123, 125 లోగల డ్రెన్ పోరంబోకు 120 సెంట్ల స్థలం గత కొన్ని నాళ్లుగా ఆక్రమణకు గురైంది. దీన్ని గమనించిన గ్రామ ప్రజలు గ్రీన్ ట్రిబ్యునల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారిక లెక్కల ప్రకారం మొత్తం ఆ కాలువ 6 ఎకరాల 50 సెంట్లు భూమి ఉంది. గత కొన్ని నేళ్లు గా ఆ కాలువ ఆక్రమణకు గురి కావడంతో పూర్తిగా కనుమరుగ అయ్యే పరిస్థితిని ఉంది. దీనిపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు రంగంలో దిగి 42 మంది ఆక్రమ దారులను గుర్తించి నోటీసులు జారీ చేశారు. అలాగే 120 సెంట్ల భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడి, గ్రామపంచాయతీకి అప్పగించారు. అయితే పంచాయతీ పరిధిలో ఉండడంతో వైసీపీ పార్టీలో ఎన్నికైన ఆ గ్రామ సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు కన్నుబడింది. రహదారి పక్కనే



కాలువ భూమి ఉండడంతో 20 సెంట్లు భూమిని కాజేయాలని పాగ వేశాడు. దీంతో గ్రామ ప్రజలు ఆగ్రహించి వైకాపా సర్పంచ్ కి వ్యతిరేకంగా ఐదు రోజులపాటు నిరసన దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ అయినను పార్టీ నుండి సస్పెండ్ చేసి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని బుద్ధి చెప్పారు. దానిని ఆసరాగా తీసుకుని ఎన్నికల సమయంలో గ్రామస్తులు ఎవరు సహకరించక, యానం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్ నేతృత్వంలో చొల్లంగిలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాడు. టిడిపి అధికారం చేపట్టినాటి నుండి మరల తన రుబాబు ప్రారంభించాడు.

**ఇతను జంపర్ పొలిటిషన్**

ఎక్కడ అధికారం ఉంటే అక్కడ పార్టీలు మారుతూ ఇతని రాజకీయ పబ్బం గడుపుతుంటాడు. 2013 టిడిపి, 2016 వైకాపా 2018 టిడిపి 2021 వైకాపా 2024 టిడిపి ఇలా పార్టీలు మారుతూ గ్రామంలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. అప్పటి వైకాపా పార్టీ అధికారం, తన కుమారుడు చనిపోయాడని సానుభూతితో బలహీనవర్గమైన కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన టిల్లపూడి నాగేశ్వరరావును ప్రజలు సర్పంచ్ పదవిని కట్టబెట్టారు. దీని ఆసరాగా తీసుకుని అనేక అన్యాయాలు అక్రమలకు పాల్పడుతున్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి అక్రమాలను అరికట్టే విధంగా ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పితాని పోతురాజు, పలివెల రవి గుత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న ఆలు మగలపై నాటు తుపాకీతో కాల్పులు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** సామాజిక అనుచిత సంబంధం బెడిసి కొట్టిన నేపథ్యంలో పగతో రగిలిపోతున్న ఓ వ్యక్తి కసి తీర్చుకోడానికి నిద్రిస్తున్న ఆలు మగలపై నాటు తుపాకీతో కాల్చి ఆపై పరారైన ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదమల్లాపురం పంచాయతీ పరిధిలోని శృంగధార గిరిజన గ్రామంలో సోమవారం తెల్లవారు జామున జరిగింది. ఎస్సై శ్రీహరిబాబు తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సామాజిక వర్గానికి చెందిన సూర్యావతి (కుమారి 28)కి, శృంగధార గ్రామానికి చెందిన ఎస్టీ కొండ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాకుడు చంద్రయ్య (35))తో కొన్నేళ్ళ క్రితం వివాహమైంది. ఈ దంపతులకు ఐదో తరగతి చదువు మానేసిన శ్రీరాములు, మూడో తరగతి చదువుతున్న నాగచైతన్య, అన్నపూర్ణ ముగ్గురు పిల్లలు ఉన్నారు. సంతానం కలిగిన కొన్నేళ్ళకు కుమారికి రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామానికి చెందిన ఎస్సీ మాల సామాజిక వర్గీయుడు ముర్ల మణికంఠ కుమార్ (గబ్బర్ సింగ్ 30) తో సామాజిక అనుచిత సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొంత కాలం పాటు మణికంఠ కుమార్ తో కలిసి వాతంగిలోనే సహజీవనం కొనసాగించింది. అయితే పరివర్తన చెందిన సూర్యావతి ఈ అనుచిత సంబంధాన్ని ఇటీవల కాలంలో తెగతెంపులు చేసుకుని నిజ భర్త చంద్రయ్య దగ్గరికి వచ్చి చేరింది. చంద్రయ్య తన ముగ్గురు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా భార్యను అక్కున చేర్చుకున్నాడు. దీంతో సూర్యవతి తనను విడచి వెళ్ళి సొంత భర్తతో కాపురం చేసుకుంటూ తనను పూర్తిగా విస్మరించిందని మణికంఠ కుమార్ కసి పెంచుకున్నాడు. సూర్యవతిపై పగ తీర్చు కోవడానికి శృంగధార గ్రామంలో కత్తి చేతపట్టుకొని మణికంఠ కుమార్ శృంగధార గ్రామంలో వరుసగా మూడు రోజుల పాటు హల్ చల్ చేసాడు. అతని కంటపడ కుండా ఆమెను గ్రామస్తులు మరుగు చేసారు. ఐతే సోమవారం తెల్లవారు జామున శృంగధారలోని తమ ఇంటి లోపలి ఉక్కపోతను భరించలేక తెల్లవారు జామున ఇంటి గుమ్మంలో భార్యా, భర్తలు కాకుడు చంద్రయ్య, సూర్యావతి దంపతులు కలిసి నిద్రిస్తుండగా వారి వద్దకు పగతో రగిలిపోతున్న కుమార్ చేరుకుని నాటు తుపాకితో విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. దీంతో కలిసి పడుకున్న భార్యా భర్తలు ఇరువురికీ తుపాకీ గుండ్ల గాయాలు అయ్యాయి. సూర్యావతి తొడ కాలును చీల్చుకొని తుపాకీ గుండు బయటకు పోయింది. ఇక చంద్రయ్యకు చాతీలో గుండెకు దగ్గరగా గుండు గాయం చేసి పక్కకు దూసుకు పోయింది. పగ చల్లారిన కుమార్ అనుమర్తి కొండల మీదుగా రాజవొమ్మంగి మండలం వాతంగి వైపు పరారు అయ్యాడు. క్షతగాత్రులను 108 వాహనం సహాయంతో తొలుత ప్రత్తిపాడు ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రికి తరలించారు. బాధితులు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్యం నిలకడగా ఉందని వినికిడి. కాల్పుల సంఘటనకు కారణం సామాజిక అనుచిత సంబంధం బెడిసి కొట్టడమేనని ఎస్సై.శ్రీహరిబాబు నిర్ధారణకు వచ్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామన్ మ్యాన్ మాదిరిగా సీఎం... సీబీఎన్ 2.0

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పాలనా విధానంలోనే కాదు.. ప్రజలతో మమేకమయ్యే తీరు కూడా మారింది.నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం అప్పుడప్పుడు కామన్ మ్యాన్‌లానూ మారిపోతున్నారు. ఒకప్పటి చంద్రబాబుకు.. ఇప్పుడు కనిపిస్తున్న చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ప్రజాసేవే అసలైన రాజకీయం అని నమ్మిన నాయకుడు.. ఆ ప్రజలతోనే మమేకమవుతున్నారు. జనంలో ఉంటున్నారు. జనంలా ఉంటున్నారు. చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు.. ఎక్కువగా పరిపాలనలోనే బిజీగా ఉండేవారు. ఆఫీసుకే పరిమితమయ్యేవారు. ఇప్పుడు ప్రజల మధ్యకే నేరుగా వెళ్తున్నారు. సీఎం అంటే సిన్సియర్‌గా పాలనపై దృష్టిపెట్టడమే కాదు.. అప్పుడప్పుడు సింపుల్‌గా ఇలా జనాలతో కనెక్ట్ అవడం కూడా అనే కొత్త ఒరవడికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. సింప్లిసిటీ అంటే ఏమిటో చూపించిన సీఎం.

**జూలై 2 వ తేదీ.. తూర్పుగోదావరి జిల్లా...**

రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరంనుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబునుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు

**ఆగస్టు 2వ తేదీ ప్రకాశం జిల్లా..**

ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా ఎప్పటిలా కాకుండా.. వినూత్నంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. భారీ వేదిక లేదు.. భారీ టెంట్లు లేవు.. కుర్చీలు లేవు.. దద్దరిల్లిపోయే సౌండ్ లేదు.. దిమ్మతిరిగిపోయే ఏర్పాట్లు లేవు. మండుటెండలో.. పంటల పొలాల మధ్యలో.. రైతన్నల సమక్షంలోనే.. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని.. ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం. కల్లంలో ఏర్పాటు చేసిన మంచం మీదే కూర్చున్నారు. రైతులతో పాటే సింపుల్‌గా కుర్చీలో రిలాక్స్ అయ్యారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రెట్టింపు సంక్షేమం అందుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని.. ఇంతకంటే తనకు కావాల్సిందేముందని బాబు చెబుతున్న తీరు చూస్తుంటే.. ఆయనలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

రోజుకు ఒక్కసారైనా నన్ను తలుచుకుంటారా...

ఎన్ని కష్టాలున్నా.. అవన్నీ తన వరకే పరిమితమని.. జనం సుఖ,సంతోషాలతో ఉండాలనేదే తన ఆకాంక్ష అని అంటున్నారు. రోజుకు ఒక్కసారైనా తనని తలుచుకుంటారా? అని జనాన్ని అడగడం కూడా కొత్తగా కనిపిస్తోంది. రాజకీయ నేతగా, సీఎంగా.. చంద్రబాబు రాజకీయ జీవితం ఎప్పుడూ విజన్, క్రమశిక్షణ, అభివృద్ధి అనే వాటి చుట్టే తిరుగుతూ ఉంటుంది. కానీ.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా రెండోసారి అధికారం చేపట్టాక.. బాబులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పేదల సేవ అనే కార్యక్రమంతో.. జనంతో మమేకమై, వారి మధ్యే ఎక్కువ సమయం గడుపుతున్నారు. పేదల సేవకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్తూ కొత్త ఒరవడి సృష్టించారు. ఈ మార్పు కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపైనే దృష్టి. నిజానికి చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా.. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించిన నాయకుడిగానే కనిపించేవారు.

## ఎరువులు విత్తన కొరత నివారణకు చర్యలు తీసుకోవాలి..

వైసీపీ నాయకులు కలెక్టర్‌కు వినతి.....



**కాకినాడకలెక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో రైతులు ఎరువులు, విత్తనాలు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం చర్యలు తీసుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా కోరారు.వైసీపీ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా దాడిశెట్టి రాజా సారథ్యంలో మాజీ ఎంపీ వంగా గీత, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,మాజీమంత్రి తోట నరసింహం తదితరులు పాల్గొని కాకినాడ కలెక్టర్ షన్మోహన్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరఫరాలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు నీటి కొరత నివారించి ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. దాడిశెట్టి రాజా చంద్రబాబును "కరువు చంద్రబాబు"గా, లోకేశ్‌ను "రైతు వ్యతిరేక వారసుడు"గా ఎద్దేవా చేస్తూ, గత వైసీపీ పాలనలో వ్యవసాయ రంగాన్ని ప్రగతి బాటలో నడిపించి అన్నదాత ముఖాల్లో సంతోషం ఉండే విధంగా చేశారో వివరించారు. ప్రస్తుతం రైతుల పక్షాన వైసీపీ పార్టీ నిలబడి ఉందని, ఎరువుల కొరత వంటి సమస్యలను పరిష్కరించేందుకు తెలుగు దేశం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ముగ్గురికి జరిమానా

నలుగురికి మూడురోజుల జైలు శిక్ష



**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా త్రాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, (ఐపీఎస్)ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లా కిర్లంపూడి పోలీసులు డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వీరిని గౌరవ పత్తిపాడు కోర్టు ఎదుట హాజరుపరిచారు.

కేసును పరిశీలించిన గౌరవ న్యాయస్థానం నలుగురు వ్యక్తులకు మూడురోజుల పాటు జైలు శిక్షను విధించింది. మిగిలిన ముగ్గురికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 30,000 జరిమానా విధించింది.ఈ సందర్భంగా జగ్గంపేట సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, "తాగి వాహనాలు నడిపే వారి పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు అని అలాగే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## CHANGE OF NAME

I, RAYUDU DURGA PRASAD s/o RAYUDU RAMU D.NO: 21- 5- 21, salipeta, Indanam vari veedhi, Kakinada urban, Kakinada District,A.P. I have changed my daughter name from RAYUDU RATNAM (Old Name) to RAYUDU PAARNAVI RATNA (New Name) Hence she is being called RAYUDU PAARNAVI RATNA As per Affidavit dated 29-07-2025. for all future purpose.

## పేరుమార్పు

**నేను, షేక్ మహబూబ్ షరీఫ్, S/o. షేక్ అబ్దుల్ ఖాదర్ జీలానీ, D.No. 10-4-44, శేషగిరిరావు వీధి, రామారావుపేట, కాకినాడ జిల్లా, కాకినాడ జిల్లా, A.P. నా కొడుకు పేరును షేక్ అబ్దుల్ ఖాదర్ ష్రీఫ్ (పాత పేరు) నుండి షేక్ అబ్దుల్ ఖాదర్ షరీఫ్ (కొత్త పేరు)గా మార్చడం వలన మేము అందరికి షేక్ అని పిలుస్తాము.**

## దస్తావేజులు పోయినవి...

**తూర్పుగోదావరి జిల్లా( కాకినాడ జిల్లా) పిఠాపురం మండలం, పిఠాపురం మున్సిపాలిటీకి సంబంధించిన మాకెళ్ళ పద్మ లక్ష్మి ఖాతా నెంబర్ 4810 సంబంధించిన లింక్ డాక్యుమెంట్ దస్తావేజు నెంబర్ 1245 /1999, దస్తావేజు నెంబర్ 836/2007 దారి మార్గంలో మిస్ అయిపోయినవి..**

**అడ్రస్: 2-244/A, దత్తనగర్, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా..**

**ఆధార్ నెంబర్: 844337764646.**

## దస్తావేజులు పోయినవి...


తూర్పుగోదావరి జిల్లా( కాకినాడ జిల్లా) పిఠాపురం మండలం, పిఠాపురం మున్సిపాలిటీకి సంబంధించిన నూకెళ్ళ పద్మలక్ష్మి ఖాతా నెంబర్ 4810 సంబంధించిన లింక్ డాక్యుమెంట్ దస్తావేజు నెంబర్ 1245 /1999, దస్తావేజు నెంబర్ 836/2007 కాకినాడ బీచ్ రోడ్డు నుండి ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా దారి మార్గంలో డైరీ ఫార్మ్ సెంటర్లో డాక్యుమెంట్ పడిపోయాయి. ఈ దస్తావేజులు దొరికిన వారు కింది అడ్రస్సుకు తెచ్చినయెడల లేదా కింద ఇచ్చిన ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసిన ఎడల తగిన పారితోషకం ఇవ్వబడును.

**అడ్రస్:** 2-244/A, దత్తనగర్, పిఠాపురం, తూర్పుగోదావరి జిల్లా(కాకినాడ జిల్లా).

**మొబైల్:** 9703999454

ఆధార్ నెంబర్: 844337764646.

# హార్మోన్ల సమస్యలతో పరేషాన్ అవుతున్నారా?



మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో జింక్ అనే ఖనిజానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇది హార్మోన్ల సమతుల్యత, రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, నరాల ఆరోగ్యం వంటి అంశాల్లో ముఖ్య పాత్ర పోషిస్తుంది. జింక్ ను సహజంగా అందించే ఆహారాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. జింక్ అనే ఖనిజం, మహిళల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఇది శరీరంలో హార్మోన్ల సమతుల్యతను నిలబెట్టడంలో, నరాల వ్యవస్థకు బలాన్ని ఇవ్వడంలో, శారీరక శక్తి అభివృద్ధి చెందడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాగే రోగనిరోధక శక్తి బలంగా ఉండటానికి.. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయడానికి కూడా జింక్ అవసరం. బాదం, వాల్‌నట్ లాంటి గింజలు జింక్‌ను ఎక్కువగా కలిగి ఉంటాయి. వీటిని రోజూవారీ ఆహారంలో చేర్చడం వల్ల మహిళలలో రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. ఇవి శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు, ఖనిజాలతో నిండి ఉంటాయి. గుమ్మడికాయ గింజలు జింక్ కు ఒక అద్భుతమైన సహజ మూలం. ఇవి తక్కువ కేలరీలతో ఉండి.. ఆరోగ్యానికి చాలా లాభాలను ఇస్తాయి. వీటిని స్నాక్స్ గా లేదా సలాడ్ లలో వేసుకుని తినవచ్చు. వేరుశెనగలు, రాజ్మా, శనగలు, మినుములు లాంటి కాయధాన్యాల్లో మంచి మోతాదులో జింక్ ఉంటుంది. వీటిని వారం అంతా వాడుతూ ఉంటే.. శరీరానికి అవసరమైన ఖనిజాలు అందుతాయి. ఒక మామూలు గుడ్డులో జింక్ సరిపడినంత ఉంటుంది. ప్రతిరోజూ ఒక గుడ్డు తినడం వల్ల మహిళలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఇది ప్రోటీన్ తో పాటు జింక్‌ను కూడా ఇస్తుంది.

పాలు, పెరుగు, చీజ్ లాంటి పాలతో తయారయ్యే పదార్థాల్లో కూడా కొంతమేర జింక్ ఉంటుంది. ఇవి ఎముకల బలాన్ని పెంచడంలో సాయపడతాయి. రోజూ వీటిని తక్కువ పరిమితిలో తీసుకోవడం మంచిది. చికెన్, మటన్ లాంటి ఎర్ర మాంసాల్లో కూడా జింక్ లభిస్తుంది. అయితే ఇవి కొలెస్ట్రాల్ కారణంగా తక్కువగా తీసుకోవాలి. వారానికి 1 నుంచి 2 సార్లు తీసుకుంటే సరిపోతుంది. సన్ ఫ్లవర్ సీడ్స్ కూడా మంచి జింక్ మూలంగా పనిచేస్తాయి. ఇవి చివరికి జీర్ణక్రియను మెరుగుపరచడంలో శక్తిని పెంచడంలో సాయపడతాయి.

## పచ్చిఉల్లిగడ్డలు తింటే పొట్టలో ఏమౌతుందో తెలుసా?



ఉల్లిపాయలు కేవలం వంటకాలకు రుచి కలిగించే పదార్థం మాత్రమే కాదు. పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, మధుమేహ నియంత్రణ, రోగ నిరోధక శక్తి వంటి అనేక లాభాలు కలుగుతాయి. మనం రోజూ వంటల్లో వాడే ఉల్లిపాయలు కేవలం రుచి కోసమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఈ విషయంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. పచ్చి ఉల్లిపాయల్లో క్వెర్సెటిన్ అనే శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి.. గుండె సంబంధిత జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రతిరోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పచ్చి ఉల్లిపాయల్లో ప్రీబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన ప్రేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారంలా పని చేసి వాటి సంఖ్యను పెంచుతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగుపడి.. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇందులో ఉండే నీటి శాతం శరీరాన్ని డీహైడ్రేషన్ కాకుండా కాపాడుతుంది. ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తాయి. కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఉల్లిపాయలు సహాయపడతాయని అనేక పరిశోధనల్లో తేలింది. పచ్చి ఉల్లిపాయలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఉల్లిపాయల్లోని కొన్ని పదార్థాలు ఇన్సులిన్ పని తీరును మెరుగుపరచి.. మధుమేహాన్ని నియంత్రించడంలో తోడ్పడతాయి. ఉల్లిపాయల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి.. జలుబు, ఫ్లూ వంటి సాధారణ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ఉల్లిపాయలు ఆహారానికి రుచిని మాత్రమే కాకుండా.. మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల గుండెకు, జీర్ణక్రియకు, రోగ నిరోధక శక్తికి ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి రోజూ మీ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను భాగం చేసుకోవడం చాలా మంచిది.

## గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే!




గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం చాలా అవసరం. కొలెస్ట్రాల్‌ను నియంత్రించేందుకు మందులకు మారుగా సహజ ఆహార పదార్థాలే ఉత్తమం. ఓట్స్, చేపలు, చిక్కుళ్లు, గింజలు, పండ్ల వంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సంబంధిత సమస్యలను నివారించవచ్చు. మన రోజూవారీ ఆహారంలో కొన్ని ఆరోగ్యకరమైన పదార్థాలు ఉన్నప్పుడు.. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం తేలికే. చెడు కొలెస్ట్రాల్‌గా పిలవబడే ాణూ ఎక్కువగా ఉన్నప్పుడు గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో అడ్డుగా ఏర్పడటానికి దారితీస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక ఆహారాలు ాణూ స్థాయిని తగ్గించడమే కాకుండా.. మంచి కొలెస్ట్రాల్ అయిన ఎణూను పెంచడంలో ముఖ్యంగా ఉంటాయి. ఓట్స్: ఓట్స్‌ను ఉదయాన్నే తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వీటిలో ఉండే బీటా గ్లూకాన్ అనే రకమైన ఫైబర్ రక్తంలోకి కొలెస్ట్రాల్ చేరకుండా ఆపుతుంది. రోజూవారీ ఆహారంలో ఓట్స్ ను చేర్చడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే అవకాశం ఉంది. కొవ్వు చేపలు: సాల్మన్, మాకెరల్, సార్డిన్స్ లాంటి చేపలలో ఒమేగా 3 కొవ్వులు చాలా ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగుపరచడంలో సాయపడతాయి. ట్రైగ్లిసరైడ్ స్థాయిలను తగ్గించి.. గుండె జబ్బుల నుండి రక్షణ ఇస్తాయి. వారంలో రెండు మూడుసార్లు వీటిని తినడం మంచిది. చిక్కుళ్లు: బలమైన ఫైబర్‌తో కూడిన చిక్కుళ్లు ఆకలి నియంత్రణలో సాయపడతాయి. కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్ లాంటివి కాల్షియం, ప్రోటీన్, ఐరన్ లాంటి పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరంలోని కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేయడంలో సాయపడతాయి. నట్స్: బాదం, వాల్‌నట్స్, పిస్తా లాంటి గింజలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా పనిచేస్తాయి. ప్రత్యేకంగా వాల్‌నట్స్‌లో ఉండే ఆల్ఫా లినోలెనిక్ ఆసిడ్ అనే ఒమేగా 3 కొవ్వు ఆమ్లం, గుండె పనితీరుకు చాలా మేలు చేస్తుంది. అయితే ఇవి ఎక్కువ కేలరీలతో ఉంటాయి కాబట్టి తక్కువగా తీసుకోవడం అవసరం. పండ్లు: ఆపిల్, ద్రాక్ష, బత్తాయి, స్ట్రాబెర్రీ లాంటి పండ్లు పెక్టిన్ అనే కరిగే ఫైబర్ తో నిండి ఉంటాయి. ఈ ఫైబర్ %ాణూ% కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది. ఈ పండ్లను రోజూవారీ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

## షుగర్‌ను కంట్రోల్ చేసే రామబాణం..

నేటి ఆధునిక జీవనశైలిలో చాలా మందిని వేధిస్తున్న సమస్యలలో మధుమేహం (డయాబెటిస్) ఒకటి. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, మధుమేహాన్ని నియంత్రించడానికి మందులతో పాటు, కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. అలాంటి వాటిలో ఒకటి నేరుడు గింజల పొడి. ఇందులో పీచుపదార్థం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల మధుమేహాన్ని నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. జీర్ణక్రియ నుంచి మధుమేహాన్ని నియంత్రించడం వరకు నేరుడు పండ్లు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో తక్కువ కేలరీలు ఉంటాయి. అందువల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. దీనితో పాటు, ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. ఇది క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిపుణుల మేరకు నేరుడు పండ్లు మాత్రమే కాకుండా దాని విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అంటున్నారు. దీనిని పొడి రూపంలో తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. నేరుడు గింజలలో జాంబోలిన్, జాంబుసిన్ అనే అంశాలు ఉంటాయి. ఇవి స్టార్చ్‌ను చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తాయి. ఇది చక్కెర స్థాయిని సహజంగా నియంత్రణలో ఉంచుతుంది. జామున్ గింజల పొడిని ప్రతిరోజూ ఒక టీస్పూన్ రూపంలో ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. దీనిని స్మూతీలు, మజ్జిగ లేదా ఓట్స్‌లో కూడా కలపవచ్చు. కానీ ఎక్కువగా తీసుకోవడం వల్ల హైపోగ్లైసీమియా (రక్తంలో చక్కెర చాలా తక్కువగా ఉంటుంది) ఏర్పడుతుందని గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా వ్యక్తి ఇప్పటికే మందులు లేదా ఇన్సులిన్ తీసుకుంటుంటే చాలా ప్రమాదంగా మారే ఛాన్స్ ఉంది. నేరుడు పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన పండు. కాబట్టి ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచదు. కానీ ప్రతి వ్యక్తి ఆరోగ్యం భిన్నంగా ఉంటుంది. కాబట్టి వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దాని పరిమాణాన్ని నిర్ణయించుకోవాలి. కార్బోహైడ్రేట్ల మొత్తం సమతుల్యతను కాపాడుకోవాలి. దాంతో పాటు ప్రోటీన్, కూరగాయలు, ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోండి. ఈ పండు వేసవి, వర్షాకాలంలో సులభంగా లభిస్తుంది. ఇతర సమయాల్లో డబ్బాలో ఉంచిన నేరుడు పండ్లను కొనుగోలు చేస్తే, లేబుల్‌ని చూసి వాటిని కొనండి. అందులో చక్కెర ఉండకూడదు. మట్టి, బ్యాక్టీరియా లేదా పురుగుమందులు లేకుండా చూసుకోవాలి. అలాగే కడిగిన తర్వాత మాత్రమే తినండి.



## అమ్మాయిల ఆరోగ్యానికి అవకాడో..



అవకాడో పోషకాలు దండిగా ఉండే పండు. ఇది మహిళల ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అవకాడోలు హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి చాలా అవసరం. ఇది పీరియడ్స్‌ను క్రమబద్ధీకరించడంలోనూ సహాయపడుతుంది. అవకాడో పోషకాలు దండిగా ఉండే పండు. ఇది మహిళల ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అవకాడోలు హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి చాలా అవసరం. ఇది పీరియడ్స్‌ను క్రమబద్ధీకరించడంలోనూ సహాయపడుతుంది. అవకాడో చర్మానికి మేలు చేస్తుంది. అవకాడోలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు (మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు) అధికంగా ఉంటాయి. ఇవి మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో ఉపయోగపడతాయి. గర్భధారణకు కూడా అవకాడో మంచిది. అవకాడోలో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉండటం వల్ల గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది పిండం అభివృద్ధికి సహాయపడుతుంది. గుండెకు మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలంగా ఉంచుతుంది.

# స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం.. సంక్షోభంలోకి గ్రామాలలో పరిపాలన

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం.. గ్రామాలలో పరిపాలన సంక్షోభంలోకి నెట్టివేయబడిందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్షం వళ్ళ రూ.2300 కోట్లు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయని జీతాలు లేక పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమ వారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ ఎస్ సి మోర్చా రాష్ట్ర అద్యక్షులు కొల్లేటి శ్రీధర్, కిసాన్ మోర్చా నేత కొండపల్లి శ్రీదర్ రెడ్డిట్ తో కలిసి మాట్లాడారు.తెలంగాణలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరిలో, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం 2024 జూన్‌లో, మున్సిపాలిటీల పదవీకాలం 2024 సెప్టెంబర్‌లో ముగిసినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదు. ఈ ఎన్నికల జాప్యం వల్ల గ్రామాలలో పరిపాలన పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయింది.ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర ఆర్థిక సంఘం నుంచి వస్తున్న రూ.2300 కోట్లు నిధులు తెలంగాణకు ఆగిపోయాయి. ప్రతి గ్రామానికీ వెళ్లినా పారిశుద్ధ్య కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న దురవస్థలు కనిపిస్తున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలు రేవంత్ రెడ్డి వరకు రాజ్యాంగ పుస్తకాన్ని చూపిస్తూ మాట్లాడే నాయకులు స్థానిక సంస్థల విషయంలో మాత్రం రాజ్యాంగ స్ఫూర్తిని ఎందుకు పాటించడంలేదు ఎన్నికల హామీలతో గాలిమాటలు మాట్లాడి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి, వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారు.

ప్రజలకు మొహం చూపించలేని స్థితికి చేరడంతో? మళ్లీ మళ్లీ ఢిల్లీ టూర్లను మొదలుపెట్టారు.ప్రజలకు లాభం లేని విధంగా వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని టూర్ల పేరిట ఖర్చు చేస్తూ, ఇటలీ కుటుంబానికి వంచిన మెట్టు అవుతున్నారు. ఇటలీ కుటుంబాన్ని ప్రాధేయపడతూ..తన కుర్చీని కాపాడుకోవడం కోసం మాత్రమే ఢిల్లీకి పోతున్నడని ఆరోపించారు. ఇప్పటిదాకా 50 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి? టూరిస్ట్ సీఎం అన్న పేరుతో ప్రజల్లో నవ్వుల పాలయ్యారు. ఈ టూర్లలో ఉన్న జోష్.. ఆరు గ్యారెంటీలు, హామీల అమలులో లేదు.రేవంత్ ఇప్పటికైనా దుబారా ప్రయాణాలు బంద్ పెట్టి పాలనపై దృష్టిపెట్టాలి. ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. 10 ఏండ్ల అవినీతి, అరాచక, కుటుంబ పాలన పోయింది.. ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయనుకుంటే... పెనంమీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారింది. ఇప్పుడు చేతగాని కాంగ్రెస్ పరిపాలన కారణంగా వందలరెట్లు ఇబ్బంది పడుతున్నరు. రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పాలనలో యూరియా బ్లాక్ మార్కెట్ బారిన పడి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కానీ సీఎం సహా మంత్రులు ప్రజల సమస్యలను పక్కనబెట్టి ఢిల్లీ టూర్లలో మునిగిపోయారు.రేవంత్...! ఇప్పటికైనా తెలంగాణ ప్రజల



ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో ఇటలీ కుటుంబం దగ్గర పడిగాపులు కాసి తాకట్టుపెట్టకు. ఇది మంచిది కాదని కాచం హెచ్చరించారు..తెలంగాణ హైకోర్టు స్పష్టంగా చెప్పింది.. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలనీ, జూలై 25లోపు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలని. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ ప్రక్రియను పూర్తిచేయలేదు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు. రాష్ట్ర శాసనసభలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించకుండా.. ఢిల్లీబాట పట్టడంలో ఔచిత్యం ఏంటి? రాజ్యాంగంలోని 243-ఆ(6) ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను నిర్ణయించే పూర్తి అధికారమూ రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అసలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇయ్యలేక కాంగ్రెస్ కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకు ఢిల్లీ బాట పట్టింది. ఇదంతా డ్రామా.. పైగా ప్రజల దృష్టి మరల్చేలా బిజెపిపై, బిజెపి నాయకులపై విమర్శలు చేస్తున్నరు. అందులో భాగంగానే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. ఈ రాష్ట్రానికి 10 మంది ముఖ్యమంత్రులున్నరు.. ఆ ముఖ్యమంత్రుల్లో తాను ఒక్కడినని నిరూపించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పడరాని పాట్లు పడుతున్నరు. అవసరం లేని పాదయాత్ర చేస్తూ తిప్పలపడ్తున్నరు.తెలంగాణకు బిజెపి నాయకులు శకునిలా దాపురించారని మహేశ్ కుమార్ గాడ్ ఆరోపణలు చేశారు. నిజానికి తెలంగాణ అభివృద్ధికి పట్టిన అసలైన రాహువు మాత్రం రేవంత్ రెడ్డే. రెవంత్ రెడ్డి ఒక శని లాగా తెలంగాణకు పట్టుకున్నడు. ఆయన సీఎం అయిన తర్వాతే రాష్ట్రవ్యాప్తంగా అభద్రత ముసురు కమ్మింది, అభివృద్ధి దారితప్పింది.నిధుల కొరత, పరిపాలనలో అయోమయం, కలుషిత రాజకీయాలు పెరిగాయి. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులకు భూములు కేటాయించకుండా అభివృద్ధిని ఆటంకపరిచారు. ప్రజల్లో తిరిగేందుకు ధైర్యం లేక ప్రతిపక్ష నాయకులపై తిట్లు, విమర్శలతోనే కాలం వెల్లదీస్తున్న దరిద్రపు పాలన కాంగ్రెస్ పార్టీది. ఇవన్నీ రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన రాహు గ్రహణ ప్రభావమే.రాముడు బీజేపీకి ఏమైనా సొంతమా? అని మహేశ్ కుమార్ గౌడ్ అడుగుతున్నారు... తెలుసుకోండి... అవును! బిజెపి రాముడికీ సంబంధం ఉంది. భారతదేశానికీ రాముడికీ, జాతీయతకూ రాముడికీ సంబంధం ఉంది. బిజెపి డీఎన్ఏ, భారతదేశ డీఎన్ఏ ? రెండింటిలోనూ శ్రీరామచంద్రుడే ప్రతిబింబంగా నిలుస్తారు.అయితే... కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ ఏమిటి? ఇటలీ డీఎన్ఏనా? లేక రావణాసురుడి డీఎన్ఏ కావొచ్చేమో... ఓసారి పరీక్షించుకోవాలి.కాంగ్రెస్ వారసత్వం రావణాసురునిదైతే, దాన్ని పాటించండి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నడిపిస్తున్నది రాక్షస పాలన కాదా? తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ అసమర్థ, నిరంకుశ పాలనను చూసి 'అయ్యో రామా!' ఏడుస్తున్నారు. పుట్టెడు దు:ఖంతో చలించిపోతున్నరు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆఖరికి రాముడిని కూడా రాజకీయాల్లోకి తీసుకురావడం సిగ్గుచేటు.అయోధ్యలో రామమందిరం కోసం ఉద్యమించింది బిజెపి.. వందల ఏండ్ల భారతీయుల కలను సాకారం చేసింది. కాంగ్రెస్ పార్టీ రామమందిర ఉద్యమాన్ని వ్యతిరేకించింది. సుప్రీంకోర్టులో వ్యతిరేకంగా కేసులు పెట్టింది. రాముడి ఆనవాళ్లను కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.శ్రీరాముడు ఈ దేశానికి ఆదర్శమూర్తి. ఆయన భారతీయుల, హిందువుల ఆరాధ్యదైవం. పరిపాలన అంటే ఏమిటో, కుటుంబ వ్యవస్థ ఎలా ఉండాలో, అన్నదమ్ముల మధ్య ఐక్యత ఎలా ఉండాలో ఆయన జీవితం ద్వారా నేర్పించారు. ఈ విలువలు కాంగ్రెస్ పార్టీకి లేకపోవడం వాళ్ల దురదృష్టం. అందుకే మహేశ్ కుమార్ గౌడ్ గారు ఆలోచించుకోవాలి. రాముడిని వ్యతిరేకించడమేనా వారి రాజకీయ ధోరణి?రాజకీయాల్లో ఆరోపణలు సహజం. వ్యక్తుల గురించి, పార్టీల గురించి మాట్లాడుకోవచ్చు. కాని దేవుళ్ల గురించి, ధర్మం గురించి జాగ్రత్తగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాం.ధర్మం గురించి, రాముడి గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరు. కాంగ్రెస్ పార్టీలో పది మంది ముఖ్యమంత్రులు.. మంత్రులు ప్రతి వంద కిలోమీటర్లకు హెలికాప్టర్ వాడుతూ ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నరు. హెలీకాప్టర్ లో పోవడం కోసం కొట్లాడుతున్నరు.హెలీకాప్టర్లు.. ఢిల్లీ టూర్లు.. స్పెషల్ ట్రైన్లు.. ఇది కాంగ్రెస్ పాలన. దమ్ముంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. లేకుంటే చేతగాకపోతే తప్పు ఒప్పుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలని హెచ్చరిస్తున్నాం.ఎమ్మెల్సీ కవిత.. ఇంట్లో కుటుంబమే రానియ్యడం లేదు. ఏకాకిగా మారారు. సొంత పార్టీ నాయకులే కవితపై విమర్శులు చేస్తున్నరు. ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కవిత ఏనాడు బీసీల కోసం పనిచేయలేదు. బీసీల రిజర్వేషన్లు 34 నుంచి 22 శాతానికి తగ్గించింది కేసీఆర్ పాలనలోనే.. ఇప్పుడు బీసీల పట్ల కపట ప్రేమ చూపించడం సిగ్గుచేటు.ఎమ్మెల్సీ కవిత తన కుటుంబంలో ఆస్తుల గొడవ జరుగుతోంది. దాంతో ఫ్రస్టేషన్ లో ఆమె ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు.52

# వారసత్వంలో ప్రాచీన సాంస్కృతిక

**నేతన్నలను వెలుగులోకి తెచ్చిన కవులు, రచయితలు**

**దేశంలో రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**

భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత? సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

**రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**




దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ?వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ?ప్రతి యేడాది ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. 'చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి' అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు 'సంత్‌కబీర్' అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.

**చేనేత రంగంలో బలపడాలి**

వాస్తవానికి, చేనేత రంగంలో బలపడాలంటే? అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది. ఈ గుత్తాధిపత్యమే నేతన్నల జీవితాలను బలి తీసుకుంటోంది. ఈ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలి. చేనేత కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. చేనేతకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. కానీ, 'పుండు ఒక చోట అయితే? మందు మరోచోట రాస్తున్నారు' ఈ వైఖరి సరైంది కాదు. బనారసి పట్టు చీరల నుంచి పష్మినా శాలువాల వరకూ గొప్ప వైవిధ్యం వుంది మన చేనేత ఉత్పత్తుల్లో. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాలి. ప్రభుత్వాల దృష్టి మారాలి. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బట్టల తయారీకి అవసరమైన నూలు రాయితీతో అందించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. తద్వారా కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలి.

# స్పోర్ట్స్ పాలసీతో తెలంగాణ సర్కార్

**హైదరాబాద్ :** పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది రేవంత్ సర్కార్.. హైదరాబాద్ ఊఎఅఖ వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు.ఉద్యమంలో ముందుభాగంలో నిలబడి పోరాడిన యువత.. గత ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడిందని ప్రభుత్వం భావిస్తోంది. యువతీయువకుల్లోని బలమైన పోరాట స్ఫూర్తిని క్రీడల వైపు మళ్లించాలన్నది సర్కార్ ఆలోచన. క్రీడా విధానంలో రాజకీయాల జోక్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో



పబ్లిక్, ప్రైవేట్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించారు. కార్పొరేట్ కంపెనీల్లో సక్సెస్ స్టోరీ ఉన్నవాళ్లు, క్రీడల్లో రాణించి పతకాలు తెచ్చి దేశానికి గర్వకారణంగా నిలబడ్డవాళ్లు పాలసీలో కీలకంగా మారబోతున్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లో రాణించేవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్, సిరాజుద్దీన్, నికత్ జరీన్ లాంటి స్పోర్ట్స్ స్టార్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని రంగాల్లో ప్రపంచంతో పోటీపడుతున్నాం.. క్రీడల విషయంలో మాత్రం ఎందుకు బలహీనంగా ఉన్నాం.. అని మనల్ని మనం ప్రశ్నించుకో వాలన్నారు. భారత్‌కు బలమైన క్రీడావేదిక కావాలి.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలి అని పిలుపునిచ్చారు

## గ్రీవెన్స్ డే.. బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## అధికారిక పర్యటనలో మొదటి సారి రాష్ట్ర అధ్యక్షుని రాక

**- కార్యకర్తలు బలంగా ఉన్నా నిర్దేశం చేయలేని నాయకత్వం**

**- బిజెపిలో గ్రూపుల విభేదాలు వీడేనా**

**పెద్దపల్లి :** పెద్దపల్లిజిల్లాలో బిజెపికి కార్యకర్తలు, అభిమానులు మెండుగానే ఉన్నా వారికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకులు లేకపోవడమే పెద్ద అవరోదంగా మారిందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ రెండు గ్రూపులుగా మారిన నాయకత్వంతో ఆ పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడి పోయారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి పగ్గాలు చేపట్టిన రామచంద్ర రావు ద్వారా ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పడుతుందనే భావన కార్యకర్తలు, క్రింద స్థాయి నాయకుల్లో ఆశలను చిగురింప చేస్తున్నాయి. గతంలో ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినా ఎవరు కూడా ఇలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. కాగా పెద్దపల్లి నియోజకవర్గం లో రెండు వర్గాలుగా రాజకీయాలు సాగుతున్నాయి. ఒకటి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణరెడ్డి, మరొక వర్గం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్న దుగ్యాల ప్రదీప్ కుమార్. అయితే గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ దుగ్యాలకు ఇవ్వగా ఆయనకు ఆ పార్టీ స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలువ లేకపోయిందనే ప్రచారం జోరుగా సాగింది. ఇక వీరిద్దరూ కూడా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉండరనే అపవాదు కూడా బిజెపిలో బలమైన వాదన చోటు చేసుకున్నది. గతంలో కూడా ఆదినాయకత్వం ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించలేదు పైగా గ్రూపు రాజకీయం. దీంతో చాలా మంది పార్టీలోని ఓ వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు లోపాయి కారంగా మద్దత్తుగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక రాష్ట్ర నాయకత్వం కూడా పెద్దపల్లి జిల్లాతోపాటు పెద్దపల్లి నియోజకవర్గాన్ని పక్కన పెట్టేశారనే విషయాలు అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. ఇప్పటికి జిల్లా అధ్యక్షులు, ఆ స్థాయి నియామకాల్లో కూడా ఆ వర్గాల బలమే బలంగా పని చేశాయి. దీంతో చాలా మంది కార్యకర్తలు, నాయకులు పక్క పార్టీల వైపు దృష్టి సారించారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర అధ్యక్షుల రాక ఈ గ్రూపులకు బలమైన సంకేతాలు ఇవ్వనున్నట్లుగా తెలుస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో కష్ట పడ్డ వారికే భవిష్యత్ లో అవకాశాలు ఉంటాయానే వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర అధ్యక్షుని రాకతోనైనా గ్రూపు రాజకీయాలకు తెరపడుతుందో లేదో వేచి చూడాలి.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 43**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ఆర్డీవో లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డీఆర్డీవో రఘు వరన్,డీపీవో మధన్ మోహన్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు కలసి వినతి పత్రం అందచేశారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలని సంకల్పంతో దాదాపు 80 గజాల విస్తీర్ణం లో అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి నూకపెల్లి అర్బన్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని జీవన్ రెడ్డి అన్నారు.ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం విడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 2,000 ఇందిరమ్మ ఇండ్లను కూల్చివేసి వాటి స్థానంలో 4,520 డబులు బెడ్ రూమ్ లను నిర్మించారని,మిగతా 1611 ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశలలో ఉండగా వాటి నిర్మాణానికి 52 కోట్ల రూపాయలు అవసరమని కలెక్టర్ నివేదించారు.కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పేరుతో అందులో నుండి 100 ఇండ్లను తొలగించారని ఆన్నారు.దీంతో చాలామంది ఇందిరమ్మ ఇండ్లను కోల్పోవడం జరిగిందని జీవన్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వానికి కోరారు,..3,500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కేవలం 500 మంది మాత్రమే ప్రస్తుతం నివాసం ఉంటున్నారని,మిగతా 3000 మంది ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రావడం లేదు వాళ్ళు నిజంగా అర్హులా ? కాదా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.నూతనంగా ఇండ్లు నిర్మించినప్పుడు వెంటనే అన్ని రకాల సదుపాయాలు ఏర్పడడం అనేది సాధ్యం కాదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్లు కోల్పోయిన బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికి వ్యతిరేకంగా పెద్దకొత్తపల్లిలో కుల సంఘాల నాయకుల నిరసన

**నాగర్ కర్నూలు :** పెద్దకొత్తపల్లి లో ఎంపి మల్లు రవికి వ్యతిరేకంగా కుల సంఘాల నాయకులు నిరసన కు దిగారు. మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నరసింహా పై ఎంపీ మల్లురవి చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రధాన రహదారిపై రాస్తారోకొ చేపట్టారు. .ఈ నెల 2న జరిగిన డిప్యూటీ సిఎం మల్లు.భట్టి విక్రమార్క పాల్గొన్న బహిరంగ సభలో తనపై నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు.రవి చేసిన అనుచిత వ్యాఖ్యలను మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నర్సింహా ఖండించారు. పీ మల్లు రవి వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఆయనకు మద్దతుగా కుల సంఘాలు పలు ఏకమయ్యాయి... బైకాట్ మల్లురవి - గో బ్యాక్ మల్లు రవి అని నినాదాలతో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో చేపట్టారు.. దీంతో వాహానాలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీ పెట్టిన అభ్యర్థి అని ఖమ్మం జిల్లాకు చెందిన స్థానికేతరుడు అయిన ఎంపీ మల్లు రవిని పెద్దకొత్తపల్లి లో అత్యధిక మెజార్టీతో గెలిపించాం. అయినా మమ్ములను కించపరిచి మాట్లాడడం తగదని అంటూ కొల్లాపూర్ లో ఎంపీ మల్లు రవి ఎలా పర్యటిస్తాడో చూస్తాం, ఆయన పర్యటనలను అడ్డుకుంటాం హెచ్చరించారు

# బిజినెస్

## తగ్గేదేలే అంటున్న బంగారం ధరలు

### బైక్‌ను ఎన్ని కి.మీ తర్వాత సర్వీస్ చేయాలి?



మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళినప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. బైక్ నడుపుతున్నప్పుడు మీరు చాలా విషయాలను గుర్తుంచు కోవాలి. మీరు బైక్ నడుపుతుంటే మీ బైక్‌ను ఎప్పుడు సర్వీస్ చేయించుకోవాలో మీరు తెలుసుకోవాలి. ప్రతి 2000 కి.మీ. కి బైక్ సర్వీస్ చేయాలి. సకాలంలో సర్వీస్ చేస్తే బైక్ పనితీరు, ఇంజిన్ లైఫ్, మైలేజ్ అన్నీ బాగా, బలంగా ఉంటాయి. కొత్త బైక్ మొదటి సర్వీస్ 500-750 కి.మీ. వద్ద చేయాలి. అలాగే ఏదైనా కారణం చేత మీరు 2000 కి.మీలకు సర్వీస్ చేయలేకపోతే ఖచ్చితంగా 2500 కిలోమీటర్ల వద్ద చేయండి. కానీ 2500 కి.మీ. కంటే తరువాత సర్వీస్ చేయవద్దు. మీరు ఇలా చేస్తే క్లచ్ ప్లేట్, పిస్టన్, బైక్ చైన్ కూడా దెబ్బతింటుంది. మీరు బైక్‌ను సకాలంలో సర్వీస్ చేయకపోతే పిస్టన్ దెబ్బతిన్నట్లయితే. దానిని మరమ్మతు చేయడానికి మీకు దాదాపు 3 వేల రూపాయలు, క్లచ్-పిస్టన్ మరమ్మతు చేయడానికి 4500 రూపాయల వరకు ఖర్చవుతుంది. ఇంజిన్ దెబ్బతిన్నట్లయితే మీరు 6 నుండి 7 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళినప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. ఎలక్ట్రికల్ సిస్టమ్, వైరింగ్ కూడా తనిఖీ చేస్తారు. మీ బైక్ ఇంజిన్ చాలా శబ్దం చేస్తుంటే మీరు దానిని సర్వీస్ చేయించుకోవచ్చు. లేదా మైలేజ్ తక్కువగా ఉంటే, అలాగే బైక్ నుండి పొగ వస్తుంటే మీరు వెంటనే బైక్‌ను సర్వీస్ చేయించుకోవాలి.

### అత్యధిక రాబడిని ఇచ్చిన టాప్ 3 మ్యూచువల్ ఫండ్స్




మనలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ప్రధాన కారణం డబ్బు త్వరగా పెరగాలని కోరుకోవడమే. ఒత్తిడి లేకుండా లాభాలు వచ్చేలా ఉండాలని భావిస్తుంటారు. కానీ అనేక మందికి కూడా ఎలాంటి ఫండ్లలో ఇన్వెస్ట్ చేయాలనే విషయాలు తెలియవు. అయితే (అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా) జూలై 31, 2025 డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మంచి రాబడి ఇచ్చిన టాప్ మ్యూచువల్ ఫండ్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం. ఒకవేళ మీరు భారీ రాబడితోపాటు మార్కెట్‌లో హెచ్చుతగ్గులను తట్టుకోగలిగితే ఈ ఫండ్ మీకు సరిపోతుంది. గత ఐదేళ్లలో ఈ ఫండ్ ఏకంగా 40.17% వార్షిక రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ (నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ౖ=×) అదే కాలంలో 32.74% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటి అద్భుతంగా పనిచేసింది. కానీ స్మాల్ క్యాప్ ఫండ్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవనే విషయం గుర్తుంచుకోవాలి. కాబట్టి ఈ ఫండ్ ఎంచుకునేవారు దీర్ఘకాలిక దృష్టితో ఉండాలి. మిడ్ క్యాప్ ఫండ్స్ అంటే కొంత మందికి అంత ఆకర్షణగా కనిపించకపోవచ్చు. కానీ మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 36.52% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 30.42% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటేసింది. స్మాల్ క్యాప్స్ కంటే దీనిలో కూడా కొంచెం రిస్క్ తక్కువగా ఉంటుంది. లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను సాధారణంగా సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. ఎందుకంటే, ఇవి రిలయన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్ లాంటి పెద్ద, బలమైన కంపెనీల్లో పెట్టుబడులు చేస్తాయి. ఈ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 26.21% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 19.94% ఇవ్వడం విశేషం.



బంగారం, వెండి ధరలు చాలా కాలంగా ఎక్కువగానే ఉన్నాయి. అమెరికాలో డాలర్ బలం కారణంగా కొంత ఒత్తిడి ఉంది. కానీ ట్రంప్ వాణిజ్య యుద్ధ విధానం కారణంగా, పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం, వెండిని 'సురక్షిత పెట్టుబడి'గా గమనిస్తున్నారు. అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఇప్పుడు బంగారు అభరణాల మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. బంగారం ధరలు అకస్మాత్తుగా పెరగడం జరుగుతుంది. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంటుంది. ప్రస్తుతం బంగారం ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ తులం ధర లక్ష రూపాయలకుపైగానే ఉంది. దీంతో సామాన్యుడు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇక వెండి ధర కూడా అందే అది కూడా అందనంత ఎత్తుకు దూసుకుపోతోంది. +ూ జోడించకుండానే బంగారం రూ. లక్ష దాటింది. రాబోయే రోజుల్లో బంగారం ధరలు ప్రజలను ఆశ్చర్యపరుస్తాయని, వెండి మరింత చౌకగా మారవచ్చని కొందరు అంటున్నప్పటికీ అదేమి తగ్గకుండా లక్షకుపైగానే దూసుకుపోతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 వద్ద ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,040 వద్ద ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,01340 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 92,890 వద్ద ఉంది.ఇక వెండి ధర విషయానికొస్తే కిలో వెండి ధర 1 లక్ష 12,900 రూపాయలు ఉంది.బంగారం, వెండి ధరలు చాలా కాలంగా ఎక్కువగానే ఉన్నాయి. అమెరికాలో డాలర్ బలం కారణంగా కొంత ఒత్తిడి ఉంది. కానీ ట్రంప్ వాణిజ్య యుద్ధ విధానం కారణంగా, పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం, వెండిని 'సురక్షిత పెట్టుబడి'గా గమనిస్తున్నారు. గత 20 ఏళ్లలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. 2005లో 10 గ్రాములకు రూ. 7,638 ఉన్న బంగారం, ఆగస్ట్ 4, 2025 నాటికి రూ.1 లక్ష దాటింది . వెండి కూడా కిలోకు రూ. 1 లక్ష కంటే ఎక్కువగానే ఉంది. అంటే, దీర్ఘకాలికంగా, ఈ రెండు లోహాలు పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చాయి.

## ట్రంప్ వచ్చాక యూఎస్ నుంచి భారీగా పెరిగిన చమురు కొనుగోళ్లు!




యూఎస్ నుంచి చమురు దిగుమతులను భారత్ భారీగా పెంచింది. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ ఆ దేశాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ పెరుగుదల కనిపిస్తోందని గణాంకాలు చెప్తున్నాయి.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు యూఎస్ నుంచి ముడిచమురు దిగుమతులు 51 శాతం పెరిగాయి. మరీ ముఖ్యంగా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో యూఎస్ నుంచి ముడిచమురు దిగుమతులు ఏకంగా 114 శాతం పెరిగినట్లు సమాచారం.ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 1.73 బిలియన్ డాలర్ల విలువైన చమురు దిగుమతి చేసుకున్న భారత్.. ఆ తర్వాతి త్రైమాసికంలో 3.7 బిలియన్ డాలర్ల విలువైన చమురును కొనుగోలు చేసింది. ఈ ఏడాది జూన్‌తో పోలిస్తే జులై నెలలో యూఎస్ నుంచి చమురు కొనుగోళ్లు 23 శాతం పెరిగాయని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. గతంలో భారత చమురు కొనుగోళ్లలో యూఎస్ వాటా కేవలం 3 శాతమే ఉండేది. ఇది జులై నెలలో 8 శాతానికి పెరిగింది.ఇక 2025-2026 ఆర్థిక సంవత్సరంలో భారత చమురు దిగుమతులు కనీసం 150 శాతం పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ నుంచి భారత్ చేసుకునే సహజ వాయువు దిగుమతుల్లో కూడా భారీగా పెరుగుదల కనిపించినట్లు తెలుస్తోంది. గతేడాది 1.41 బిలియన్ డాలర్ల విలువైన సహజ వాయువు కొనుగోలు చేసుకున్న భారత్.. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 2.46 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది ఆరంభం మాత్రమేనని, సహజ వాయువు దిగుమతుల విషయంలో త్వరలోనే యూఎస్-భారత్ మధ్య కీలకమైన కాంట్రాక్ట్ జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఈ దిగుమతులు మరింత పెరిగే అవకాశం ఉంది.

# స్పోర్ట్స్

## చివరి టెస్టులో కెప్టెన్సీ అతనికే ఇవ్వాల్సింది

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ వ్యాఖ్యలు..



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ లండన్‌లోని ఓవల్‌లో జరుగుతున్నది. ఈ మ్యాచ్ ప్రస్తుతం రసవత్తరంగా మారింది. విజయం కోసం ఐదోరోజు ఇంగ్లండ్ 35 పరుగులు చేయాల్సి ఉండగా.. భారత్ నాలుగు వికెట్లు తీస్తే విజయం దక్కుతుంది. టీమిండియా ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన విషయం తెలిసిందే. నాలుగో రోజు ఆటముగిసే సరికి ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌కు రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ దూరమయ్యాడు. అతని స్థానంలో ఓలీ పోప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే, పోప్‌కు కాకుండా హ్యారీ బ్రూక్‌కు కెప్టెన్సీ అప్పగించాల్సిందని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. హ్యారీ బ్రూక్ 98 బంతుల్లో 14 ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 111 పరుగులు చేశాడు. జో రూట్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసి ఇంగ్లండ్‌ను విజయానికి చేరువ చేశాడు. బ్రూక్ 19 పరుగుల వద్ద ఉన్న సమయంలో అతని లైఫ్ వచ్చింది. సిరాజ్ క్యాచ్ పట్టి బౌండరీ రోప్‌ను తాకడంతో అవుట్ నుంచి తప్పించుకున్నాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న బ్రూక్ తన టెస్ట్ కెరీర్‌లో పదో సెంచరీని చేశాడు. స్టోక్స్ అందుబాటులో లేని సమయంలో కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్‌కి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సిరీస్‌లో పోప్ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. చివరి టెస్టులో 22, 27 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ సిరీస్‌లోని తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 34 సగటుతో 306 పరుగులు చేశాడు. హ్యారీ బ్రూక్ సహజంగానే నాయకత్వ లక్షణాలున్నాయని.. స్టోక్స్ అందుబాటులో లేకపోతే అతనికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మాజీ కెప్టెన్ సూచించాడు.

### సిరాజ్ అద్భుతం.. ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయం



లండన్‌లోని ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో 6 పరుగుల తేడాతో టీమిండియా సంచలన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో భారత్ సమం చేసింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 367 పరుగులకు ఆలౌటైంది.ఆఖరి రోజు ఆటలో భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతం చేశాడు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు మూడు వికెట్లు అవసరమవ్వగా.. సిరాజ్ మూడు వికెట్లు పడగొట్టి ఇం?గ్లండ్ పతనాన్ని శాసించాడు. ఓవరాల్‌గా సిరాజ్ ఐదు వికెట్లతో చెలరేగాడు. అతడితో పాటు ప్రసిద్ధ్ కృష్ణ నాలుగు వికెట్లతో సత్తాచాటాడు.

రూట్, బ్రూక్ సెంచరీలు వృథా..

ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్(105), హ్యారీ బ్రూక్(111) అద్భుతమైన సెంచరీలతో రాణించారు. ఓ దశలో వీరిద్దరూ తమ జట్టును సునయాసంగా గెలిపించేలా కన్పించారు. కానీ ప్రత్యర్థి జట్టు వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో కథ తారుమారైంది. ఇంగ్లండ్ ఓటమిపాలవ్వడంతో రూట్, బ్రూక్ సెంచరీలు వృథా అయిపోయాయి. కాగా తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 224 పరుగులు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌ను 247 పరుగులకు ముగించింది.

### సూర్య భాయ్ వచ్చేస్తున్నాడు..!



ఆసియా కప్-2025కు ముందు టీమిండియాకు శుభవార్త అందింది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఖండాంతర? టోర్నీకి సిద్ధమయ్యాడు. స్కై కొద్ది రోజుల కిందట మ్యూనిచ్‌లో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. సర్జరీ విజయవంతం కావడంతో అతను ఎన్‌సీఏలో రిపోర్ట్ చేశాడు. ఆసియా కప్ సమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు ఎన్‌సీఏలో తగు చర్యలు చేపట్టాడు. ఎన్‌సీఏలో రిపోర్ట్ చేయడం వల్ల స్కైను దులీప్ ట్రోఫీ కోసం పరిగణలోకి తీసుకోలేదు. వెస్ట్ జోన్ సెలెక్టర్లు స్కై అందుబాటులో లేకపోవడంతో శార్దూల్ ఠాకూర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ జట్టులో ముంబై స్టార్లు, టీమిండియా ప్లేయర్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, షమ్స్ ములానీ, తనుశ్ కోటియన్, తుషార్ దేశ్‌పాండే ఉన్నారు. కాగా, ఆసియా కప్ పూర్తి షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఈ టోర్నీని సెప్టెంబర్ 9-28 మధ్య తేదీల్లో యూఏఈ వేదికగా నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో సూర్యకుమార్ యాదవ్ భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాల్సి ఉంది. స్కై ఈ ఏడాది ఐపీఎల్‌లో చివరిసారి బ్యాట్ పట్టాడు. ఆతర్వాత అతను శస్త్ర చికిత్స నిమిత్తం మ్యూనిచ్‌కు వెళ్లాడు.

శ్రేయస్ కూడా..!

మరో టీమిండియా బ్యాటర్ కూడా ఇటీవలే ఎన్‌సీఏని సందర్శించాడు. రొటీన్ ఫిట్‌నెస్ పరీక్షల్లో భాగంగా శ్రేయస్ అయ్యర్ ఎన్‌సీఏకి వచ్చినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం శ్రేయస్ పూర్తి ఫిట్‌నెస్ సాధించి దులీప్ ట్రోఫీకి అందుబాటులో ఉన్నాడు. దులీప్ ట్రోఫీ ఆగస్ట్ 28 నుంచి ప్రారంభం కానుంది. వెస్ట్ జోన్ సెప్టెంబర్ 4న తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

### కెప్టెన్‌గా కేన్ విలియమ్సన్



ఇంగ్లండ్‌లో జరిగే హండ్రెడ్ లీగ్‌లో లండన్ స్పిరిట్ ఫ్రాంచైజీ కెప్టెన్‌గా న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్ నియమితుడయ్యాడు. కేన్ డాన్ లారెన్స్ నుంచి ఈ బాధ్యతలను చేజిక్కించుకున్నాడు. కేన్ హండ్రెడ్ లీగ్‌లో ఆడటం? ఇదే మొదటిసారి. హండ్రెడ్ 2025 రేపటి నుంచి (ఆగస్ట్ 5) ప్రారంభం కానుంది. లండన్ స్పిరిట్ సీజన్ తొలి మ్యాచ్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్స్‌తో తలపడనుంది. లండన్ స్పిరిట్‌లో కేన్‌తో పాటు డేవిడ్ వార్నర్, జేమీ ఓవర్టన్, లియామ్ డాసన్, ఆష్టన? టర్నర్, జేమీ స్మిత్, ఓలీ పోప్, రిచర్డ్ గ్లీసన్, లూక్ వుడ్, ఓల్లీ స్టోన్ లాంటి అంతర్జాతీయ ప్లేయర్లు ఉన్నారు. కాగా, ఈ సీజన్ మొత్తం ఇంగ్లండ్‌లోనే గడపనున్న కేన్ విలియమ్సన్.. టీ20 బ్లాస్ట్, కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నీల్లో మిడిల్‌సెక్స్ జట్టుకు ఆడతాడు. కేన్ మామ మిడిల్‌సెక్స్ తరఫున కూడా ఇటీవలే అరంగేట్రం చేసి ఈ సీజన్‌లోనే రెండు సెంచరీలు బాదాడు. కేన్ గతకొంతకాలంగా న్యూజిలాండ్ జట్టు దూరంగా ఉన్నాడు. మిడిల్‌సెక్స్, లండన్ స్పిరిట్‌తో ఉన్న కమిట్‌మెంట్స్ కారణంగా జాతీయ జట్టుకు అందుబాటులో లేడు. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం జింబాబ్వేలో పర్యటస్తుంది. ఈ పర్యటనలో కోసం ఎంపిక చేసిన జట్టు నుంచి కేన్ స్వచ్ఛందంగా తప్పుకున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలో కేన్ న్యూజిలాండ్ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను తిరస్కరించాడు. ప్రైవేట్ లీగ్‌లకు అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాడు.






## వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ.. మహావతార్ నరసింహాకి కలెక్షన్ల వర్షం

ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొంటిక్ సీన్లు, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' యానిమేషన్ చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హొంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. దేవతల – రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్లు భారీగా పెరిగాయి. 10 రోజులకు గాను ?105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. హిందూ సంస్థలు, స్వామీజీలు కూడా ఈ చిత్రాన్ని స్వయంగా ప్రమోట్ చేయడమే కాక, ప్రత్యేక ప్రదర్శనలకు హాజరవుతున్నారు. హైదరాబాద్‌లో 200 మంది స్వామీజీలు కలిసి ఓ థియేటర్‌లో ఈ సినిమా ప్రత్యేకంగా వీక్షించడం, ఈ చిత్రం ప్రాచుర్యం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. ఈ విజయం 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'పై భారీ అంచనాలను నెలకొల్పుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని పౌరాణిక కథల ఆధారంగా యానిమేషన్ సినిమాలు వెలుగు చూడబోతున్నాయి. రానున్న రోజులలో మరిన్ని భారతీయ యానిమేషన్ సినిమాలకు దారి తీసే మార్గదర్శక చిత్రంగా మహావతార్ నరసింహ నిలవబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు జటాధర టీజర్ అప్‌డేట్ లుక్




టాలీవుడ్ యాక్టర్ సుధీర్ బాబు నటిస్తోన్న చిత్రం జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మూవీ టీజర్‌ను ఆగస్టు 8న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు కొత్త లుక్ షేర్ చేశారు. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాపులర్ జీ స్టూడియోస్ భాగస్వామ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యాక్షన్‌తో కూడిన ఉత్కంఠభరితమైన సన్నివేశాలు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్న టీజర్ అప్‌డేట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది.. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయాయి. దీంతో తన ఆశలన్నీ జటాధరపైనే పెట్టుకున్నాడు.

## ఇండస్ట్రీని ఊపేయడానికి రెడీ అవుతున్న మరో క్రేజీ హీరోయిన్

ఈ మధ్యకాలంలో ఓటీటీ కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. థియేటర్స్ లో వచ్చే సినిమాలతో పాటు ఓటీటీలో విడుదలయ్యే సిరీస్లు , సినిమాల కోసం ప్రేక్షకులు రెట్టింపు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. దాంతో ఓటీటీలో సినిమాలకు, వెబ్ సిరీస్ లకు విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ప్రతి వారం పదుల సంఖ్యలో సినిమాలు, సిరీస్ లు రిలీజ్ అవుతున్నాయి. థియేటర్స్ లో సినిమాలు చూస్తున్న ఆడియన్స్ ఓటీటీలోనూ సినిమాలు సినిమాలను ఆదరిస్తున్నారు. ఇప్పటికే చాలా వెబ్ సిరీస్ లు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. చాలా మంది సినీ సెలబ్రెటీలు కూడా వెబ్ సిరీస్ లకు మొగ్గుచూపుతున్నారు. ఒకప్పుడు సినిమాల్లో రాణించిన వారు ఇప్పుడు వెబ్ సిరీస్ లోకి అడుగుపెడుతున్నారు. ఈ క్రమంలోనే ఒకప్పుడు హీరోగా ప్రేక్షకులను ఆకట్టుకొని. ఆతర్వాత బిగ్ బాస్ తో మంచి పేరుతెచ్చుకున్న హీరో శివాజీ కూడా మొన్నామధ్య ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. అదే 90'%o% మిడిల్ క్లాస్ బయోపిక్ . 1990 కాలం జనరేషన్ పిల్లలు, తల్లి తండ్రులు, అప్పటి పరిస్థితులు ఈ వెబ్ సిరీస్లో చూపించారు. చక్కటి ఎమోషన్స్, ఆకట్టుకునే సంభాషణలు, చక్కటి మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. సురేష్ బొబ్బిలి కంపోజ్ చేసిన ఈ సిరీస్ ఓ తెలుగు ఓటిటి మాధ్యమం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సిరీస్ వచ్చి చాలా రోజులు అవుతున్నా.. ఇప్పటికీ దీన్ని రిపీట్ గా చూసే ఆడియన్స్ ఉన్నారు. ఇక ఈ సిరీస్ లో నటించిన అందరూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ఈ సిరీస్ లో సుచితా డేవిడ్ పాల్ అనే పాత్రలో కనిపించిన చిన్నది గుర్తుందా.? ఈ చిన్నదాని పేరు స్నేహల్ కామత్. ఈ బ్యూటీ పలు సినిమాల్లో నటించింది. కాగా 90'%o% మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ లో తన నటనతో క్యూట్ నెస్ తో కట్టిపడేసింది. ఈ సిరీస్ తో స్నేహల్ కామత్ కు మంచి పేరు వచ్చింది. అంతే కాదు అరవింద సమేతసినిమాలో పూజా హెగ్డే ఫ్రెండ్ పాత్రలో కూడా నటించింది స్నేహల్. అలాగే కైలాసపురం అనే వెబ్ సిరీస్ లోనూ నటించింది. 90'%o% మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత ఈ అమ్మడు కోసం ఆడియన్స్ గూగుల్ ను గాలించారు. ఇక ఈ భామ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కూడుతున్నాయి.

## బైక్ మెకానిక్ నుంచి ఇప్పుడు ఇలా.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..



సినిమా ఇండస్ట్రీలోనే అతను టాప్ హీరో. ఆయన సినిమా వస్తుందంటే చాలు అభిమానులు పూనకాలతో ఊగిపోతుంటారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేని ఓ సాధారణ సికింద్రాబాద్ కుర్రాడు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నాడు. హీరోగా ఒకొక్క మెట్టు ఎక్కుతూ స్టార్ హీరోగా మారాడు. ఎన్నో సవాళ్లు, అవమానాలను ఎదుర్కొని స్టార్ హీరోగా ఎదిగాడు. తెలుగు, తమిళంలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు. దక్షిణాదిలో అత్యధిక ఫ్యాన్ బేస్ హీరో అతను. రీసెంట్ డేస్‌లో వరుసగా హిట్స్ అందుకున్నాడు. ఇంతకీ అతడు ఎవరో తెలుసా.. ? తమిళ్ హీరోలకు తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంటుంది. తెలుగులో విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉన్న హీరోల్లో అజిత్ ఒకరు. 1971 మే 1న సికింద్రాబాద్ లో జన్మించారు అజిత్. తండ్రి పి.సుబ్రమణ్యం కేరళకు చెందిన వ్యక్తి. చిన్నప్పటి నుంచి చదువుపై అంతగా ఆసక్తి లేని అజిత్.. కేవలం 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. ఆ తర్వాత బైక్ మెకానిక్ గా పనిచేశాడు. చదువులో ప్రావీణ్యం లేకపోయినా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీష్ భాషలు అనర్గళంగా మాట్లాడతాడు. తెలుగు, తమిళంలో అనేక హిట్ చిత్రాల్లో నటించి టాప్ హీరోగా ఎదిగాడు అజిత్. తాజాగా అజిత్ ఓ ఎమోషనల్ నోట్ షేర్ చేశాడు. సినిమా ఇండస్ట్రీలో నేను 33 ఏళ్లు పూర్తి చేసుకున్నా%ొ% ఈ సందర్భంగా మీతో కొన్ని విషయాలు పంచుకోవాలనుకుంటున్నా.. గడిచిన ప్రతి సంవత్సరం నాకు ఓ మైలు రాయి. మరెన్నో మైలు రాళ్ళకోసం ఎదురుచూస్తున్నా.. ఈ అందరి ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నా.. నా ఈ ప్రయాణం అంత ఈజీగా సాగలేదు. నేను సినిమా బ్యాగ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ నుంచి రాలేదు. ఎన్నో సవాళ్లు , అవమానాలు ఎదుర్కున్నా..జీవితంలో ఎన్నో మానసిక ఒత్తిడిలు, ఎదురుదెబ్బలు, వైఫల్యాలు నిరంతరం పరీక్షించాయి. కానీ నేను ఎప్పుడూ ఆగిపోలేదు. అన్నింటిని ఎదుర్కొన్నా.. సినిమాల్లో ఊహించని ఫ్లాపులు చూశా.. ఇక నేను ముందుకు సాగలేను అనుకున్న ప్రతిసారి మీరు ప్రేమతో నన్ను ప్రోత్సహించారు. నా దగ్గర ఏమీ లేనప్పుడు కూడా మీరు నాతో ఉన్నారు. నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ప్రేమే అందుకు కారణం.. ఇలాంటి గొప్ప అభిమానులు దొరకడం నా అదృష్టం. నా భార్య షాలిని లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఇక రేసింగ్ లోనూ నన్ను చాలా మంది అవమానించారు, నన్ను ఆడుకోవాలని చూశారు. రేసింగ్‌లోనూ మనదేశం గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నాను అంటూ అజిత్ రాసుకొచ్చారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com